నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మంగళవారం
30 ఏప్రిల్
2024
పేజీలు 12

గుంటూరు
పల్నాడు

# నామినేషన్ వెనక్కి తీసుకున్న బొర్రా





- ఫలించిన యరపతినేని మధ్యవర్తిత్వం
- బొర్రాకు సముచిత స్థానం ఇస్తానన్న "కన్నా"

**సత్తెనపల్లి ,మేజర్ న్యూస్:**
జనసేన పార్టీలో టికెట్ దక్కక, కన్నా లక్ష్మీనారాయణ వద్ద ప్రాధాన్యత లభించక స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొర్రా వెంకట అప్పారావు ఎట్టకేలకు తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి టిడిపి నేతలు ఈ మేరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు కానీ ఉపయోగం లేకపోయేసరికి చివరికి గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. బొర్రాను బుజ్జగించారు. చంద్రబాబుతో మాట్లాడించారు. భవిష్యత్తు మనదే అన్నారు.ప్రభుత్వం వచ్చాక మంచి పదవి ఇస్తామన్నారు. కన్నాతో సయోధ్య కుదిరించారు. నామినేషన్ వెనక్కి తీసుకునే వరకు వెంట ఉండి మీడియాతో మాట్లాడారు.

**ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నేను సైతం త్యాగం చేస్తా : బొర్రా**
మాజీ మంత్రి,నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో చిన్నపాటి సమస్యలు ఉన్నాయి. కూటమిలో తనకు ప్రాధాన్యత దక్కలేదు. కాబట్టే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి నామినేషన్ వేశాను. కానీ ఇప్పుడు కన్నా లక్ష్మీ నారాయణ,గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులతో కూర్చొని మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకున్నానని,టిడిపి అధినేత చంద్రబాబుతో మాట్లాడిన తర్వాత,కన్నా ఇచ్చిన హామీతో మిగతా 2వ పేజీలో

## సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీకి ఓటేయండి



**రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి**

**పొన్నూరు మేజర్ న్యూస్**
రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమపాలన కొనసాగాలంటే వైయస్సార్ పార్టీకి ఓటు వేయాలని, పొరపాటున తెలుగుదేశం పార్టీకి ఓటు వేస్తే సంక్షేమ పథకాలు ముగింపు పలికినట్టేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. పొన్నూరు ఐలాండ్ సెంటర్లో సోమవారం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హెలికాప్టర్ ద్వారా వచ్చిన ఆయన జి బి సి రోడ్ లోని సజ్జ కళ్యాణ మండపం వద్ద నుండి బస్సు ర్యాలీ ద్వారా సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల్లో జరిగే ఎన్నికలు కురుక్షేత్ర యుద్ధంతో పోల్చారు. అటుపక్క ఉన్నది కౌరవ సమూహమని గతంలో ఎన్నడూ మిగతా 2వ పేజీలో



## ఫ్యాన్ హోరు.. ప్రతిపక్షాల బేజారు



- జయహో జగన్
- ప్రచారంలో దూసుకుపోతున్న మురుగుడు లావణ్య
- సీఎం జగన్ పాలనలో జరిగిన మేలును వివరిస్తూ ముందుకు
- అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం
- తామంతా మీవెంటే అంటున్న ప్రజలు
- ఉత్సాహంగా ఎన్నికల ప్రచారం

2 లో


## పదవి విరమణ శుభాకాంక్షలు




గత 32 సం:లుగా ట్రెజరి డిపార్ట్‌మెంట్ లో పని చేసి ప్రస్తుతము నరసరావుపెట అసిస్టెంట్ ట్రెజరి ఆఫీసర్ గా పనిచేసి ఈ రోజు పదవి విరమణ పోందుతున్న

**షేక్ మౌలాలి గారికి**

శుభాకాంక్షలతో మీ ..

కుమారుడు,కోడలు : షేక్ సుభాని,కౌసర్
AG BSC,PGDM(AG DPT)
అల్లుడు, కుతురు : మొగల్ నాయబ్ రసూల్, గౌసియా బేగం
BE Design Engineer
మానవరాళ్ళు: మొగల్ సనాఅఫ్‌సిన్ , సారాఅఫ్‌సిన్
అన్న: షేక్ అబ్దుల్ రవూఫ్
Reeporter
అన్న: యస్.యమ్. బాషా
Rtd.project Officer

# ఫ్యాను జోరు... ప్రతిపక్షాల బేజారు





**మంగళగిరి,మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్సార్సీపీ ప్రచారాన్ని మరింత ముమ్మరం చేసింది.మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు చేసిన మంచిని,సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారంలో ముందుకు సాగుతోంది.నియోజకవర్గ పరిధిలో వెళ్లిన ప్రతి చోట అభ్యర్థి మురుగుడు లావణ్య కు ప్రజలు పూలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలుకుతున్నారు. అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ నీరాజనాలు అర్పిస్తున్నారు.అభ్యర్థి లావణ్య.. అవ్వాతాతలు, అక్కచెల్లమ్మలు, యువతను ఆప్యాయంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకొంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అవినీతికి తావులేకుండా సంక్షేమం అందాలన్న.. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న..ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు...

**విద్యా, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు..**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని మంగళగిరి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురుగుడు లావణ్య అన్నారు.నగర పరిధిలోని పావురాల కాలనీ,రాజీవ్ గృహకల్ప ప్రాంతాలలో సోమవారం ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మురుగుడు లావణ్య మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాల ప్లస్ మేనిఫెస్టోపై అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.2024 మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. జగనన్న అమ్మ ఒడి పెంపు వల్ల పిల్లలను బడికి పంపిన ప్రతి తల్లికి ఐదేళ్లలో రూ.85 లు లబ్ధి చేకూరుతుందన్నారు.సీఎం జగన్ పాలనలో ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాయని అన్నారు.ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలు మళ్ళీ కొనసాగాలంటే జగనన్నను గెలిపిం చాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సచివాలయ, వాలంటీర్ వ్యవస్థల ద్వారా దేశంలోనే తొలిసారిగా ఇంటికే పథకాలు,ప్రభుత్వ సేవలను చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుందన్నారు.జగనన్నను గెలిపించేందుకు,వైఎస్సార్సీపీ కి మళ్ళీ పట్టం కట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉండాలని కోరారు..





## నామినేషన్ వెనక్కి తీసుకున్న "బొర్రా"

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ వెనక్కి తీసుకుంటున్నానని బొర్రా వెంకట అప్పారావు పాత్రికేయుల ముందు వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ ఉపసంహరణ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారని వారిని అనుసరిస్తూ తాను కూడా త్యాగానికి సిద్ధమైనట్టు చెప్పారు. కన్నా తనకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారని వివరించారు. తనతో చర్చించిన యరపతినేని శ్రీనివాసరావుకు, కన్నా లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## హత్య కేసులో ముద్దాయిల అరెస్టు

### అక్రమ సంబంధం నేపథ్యంలోనే హత్య : డి.ఎస్.పి గుర్నాథ్ బాబు

**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రాజుపాలెం మండలం, మొక్కపాడు గ్రామంలో జరిగిన హత్య కేసులో సోమవారం ముద్దాయిలను అరెస్టు చేసి సత్తెనపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు డి.ఎస్.పి జి.గుర్నాథ్ బాబు తెలిపారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... మొక్కపాడు గ్రామానికి చెందిన పశ్యావుల విజయ నర్సింహారావు కనిపించడం లేదని తమ్ముడు పశ్యావుల విజయ్ కృష్ణ ఈ నెల 27వ తేదీన రాజుపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే గత ఏడాది డిసెంబర్ మాసం నుండి విజయ నరసింహారావు కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు అందుకున్న రాజుపాలెం ఎస్సై సమీర్ భాష విచారణ చేపట్టారు. ఆయన చేసిన విచారణలో పలు ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. మృతుని భార్య త్రివేణికి, మరో వ్యక్తికి మధ్య ఉన్న అక్రమ సంబంధం నేపథ్యంలో ఈ హత్య జరిగినట్లు పోలీసులు అనుమానించారు. ఈ కేసుకు సంబంధించి మృతుని భార్య త్రివేణిని, దేవరంపాడు గ్రామానికి చెందిన పులిబండ్ల ఆదిలక్ష్మిని నాగవరం గ్రామానికి చెందిన మాదాసు వెంకటరావును, తొండపి గ్రామానికి చెందిన దుగ్గినేని వెంకట్రావును, వుయ్యందన గ్రామానికి చెందిన ఏపూరి రామకృష్ణారావు లను పోలీసులు విచారించారు. మృతుని భార్య త్రివేణికి, మాదాసు వెంకటరావుకు మధ్య ఉన్న అక్రమ సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని పోలీసులు నిర్ధారించి, పై ఐదుగురిని అరెస్టు చేయడం జరిగిందని డిఎస్పి చెప్పారు. ఈ కేసు పురోగతిని వెలుగులోకి తీసుకువచ్చిన సత్తెనపల్లి రూరల్ సీఐ రాజేష్ కుమార్ ను, రాజుపాలెం ఎస్సై సమీర్ భాషను, సిబ్బందిని డి.ఎస్.పి గుర్నాథ్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.

## పెమ్మసానికి మద్దతుగా బోయపాటి నామినేషన్ ఉపసంహరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

నేటి రాజకీయాల్లో ఉన్నత విలువలు కలిగిన పెమ్మసాని వంటి నాయకులు యువతకు, భవితకు ఎంతో అవసరం. గుంటూరును అభివృద్ధి చేయాలని వచ్చిన ఆయనకు మద్దతుగా నా నామినేషన్ ఉపసంహరించుకుంటున్నాను.' అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయపాటి వెంకటరమణ స్పష్టం చేశారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో పనిచేస్తున్న వెంకటరమణ జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసే ఆలోచనతో నామినేషన్ వేసిన విషయం తెలిసిందే. అయితే ఆయన తన ఆలోచనను విరమించుకుంటూ తన నామినేషన్ ను సోమవారం ఉపసంహరించుకున్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో పూర్తి మద్దతు అందిస్తానని, ప్రభుత్వ వ్యతిరేక ఒక్క ఓటును కూడా చీలనివ్వనని ఆయనకు తెలియజేశారు.

## సంక్షేమ పాలన కొనసాగాలంటే వైసీపీకి ఓటేయండి

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ చేసిన దాఖలాలు లేని చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ బిజెపి కలిసి కూటమిగా ఏర్పడి వారితోపాటు టీవీ5, ఈనాడు ఉంటే యుద్ధం చేస్తున్నాడు . మీ బిడ్డకు తోడు ఎవరంటే మీరు ఆ దేవుని చల్లని దీవెనలు అని ఆయన పేర్కొన్నారు. జరుగుతున్న ఎన్నికలు ఎమ్మెల్యేలు ఎంపీలకు కాదు ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్లలో ఇంటింటి అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఎన్నికలని ఆయన పేర్కొన్నారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబుని నమ్మటం అంటే కొండచిలువై నోట్లో తలపెట్టడమే అని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో పేదలకు మరింత లబ్ధి చేసే విధంగా పేదల భవిష్యత్తు ఇంటింటి అభివృద్ధికి ఇంటికి అందుతున్న పౌరు సేవలు పథకాలు వాటన్నిటినీ కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్రంలో జరగని విధంగా ఇచ్చిన మాట తప్పకుండా మానిఫెస్టోలో ఏది చెప్పామో అదే చేసామని ఆయన తెలిపారు. చంద్రబాబు మేనిఫెస్టోలో అమలు కాని హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కడం అలవాటేనని ఆయన దుయ్యబట్టారు . అధికారంలోకి రాకముందు హామీల వర్షంతో ముందుకు వచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని చెత్తబుట్టలో వేయటం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు . ఇంటింటికి ఉద్యోగం అన్నాడు ఉద్యోగులు రానివారికి 2000 రూపాయలు ఇస్తానన్నాడు. రైతులకు రుణమాఫీ చేస్తానన్నాడు డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ రుణమాఫీ లంటూ హామీలు ఇచ్చి వాటిని అమలుపరిచాడా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు మళ్లీ ఇంటింటికి కిలో బంగారం ఇస్తానని కల్లబొల్లి మాటలతో మీ ముందుకు వస్తున్నాడు వాటిని నమ్మొద్దని జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తాము మేనిఫెస్టోలో ఏది చెప్పామో అది చేశామని ఓ బైబిల్ గా ఓ ఖురాన్ గా ఓ భగవద్గీతగా భావించి మేనిఫెస్టోకు అర్థం చెబుతూ ఏకంగా మేనిఫెస్టోలో చెప్పినవి 99 శాతం నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ పార్టీ అని, ఈరోజు ఎన్నికల పనిలో మీ బిడ్డ దిగుతా ఉన్నాడు. విశ్వసనీయతకు మారుపేరుగా తాము ఇచ్చిన హామీలను నెరవేర్చామన్నారు .చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసి





తాను చేసిన మంచిని చూపి ఓట్లు అడగాల్సింది పోయి జగన్ ను తిట్టి తిట్టి ఎన్నికల ప్రచారంలో ఓట్లు అడుగుతున్నాడు . అది సిగ్గుగా లేదా అని ఆయన నిలదీశాడు . నన్ను ఒక బచ్చా అని ఎన్నికల ప్రచారంలో చెబుతున్నాడు . ఓడిపోయే కాలం వచ్చినప్పుడు హీరో బచ్చాగానే కనబడతాడని ఆయన హితో పలికారు. ఇంటింటికి మంచి చేసి ధైర్యంగా ఓట్లు అడుగుతున్నాను నేను అని ఆయన పేర్కొన్నారు. ఇంటింటికి మంచి చేసి ఒంటరిగా నిలబడి ధైర్యంగా ముందుకు వస్తున్నాడు ఈ జగన్. మూడుసార్లు సీఎం చేశానన్న నీవు ఏ ఒక్క పథకం కూడా చెప్పుకోదగ్గవి గుర్తుకొస్తున్నాయని ఆయన నిలదీశారు . నీ పేరు చెబితే పేదవాడికి నీవు చేసిన ఏ ఒక్క స్కీమైనా గుర్తుకొస్తదా అని ఆయన నిలదీశారు . మీకు మంచి చేశానని చెప్పుకొని ఎందుకు ఓట్లు అడగటం లేదని ఆయన నిలదీశారు . బచ్చా అంటున్న జగన్ చేసిన మంచి చెప్పి ఓట్లు అడుగుతున్నాను. బచ్చ అంటున్న నన్ను ఎదుర్కోవటానికి ఇన్ని పార్టీలతో పొత్తు ఎందుకయ్యా అని ఆయన నిలదీశాడు . నేను బచ్చాని అయితే ఇంటింటికి సేవలు అందించే సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలు విలేజ్ క్లినిక్లు గ్రామానికి సంక్షేమ పథకాలు ఎక్కడ అవినీతి లేకుండా అందించాలని ధైర్యంగా చెబుతున్నాను 130 సార్లు బటన్ నొక్కి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు నేరుగా అక్కచెల్లెమ్మ వేశానని ఆయన పేర్కొన్నారు. నేను బచ్చానే ఇవన్నీ చేశాను మరి నువ్వు ఎందుకు చేయలేకపోయావు అని ఆయన నిలదీశారు . నువ్వెందుకు ఇన్ని బటన్ లు నొక్కలేకపోయావు అని ఆయన ప్రశ్నించారు. నేను చేపట్టిన ఇన్ని సంక్షేమ పథకాలు నీకు గుర్తుకు రాలేదా అని ఆయన నిలదీశారు. చంద్రబాబు నాయుడు 2014 లో ముఖ్యమైన హామీలు అంటూ మేనిఫెస్టోను విడుదల చేశారు. వాటిని అమలుపరిచావా ఇప్పుడు ఎన్నో హామీ ఇస్తావ్ కానీ అమలు మాత్రం తుంగలో తొక్కేస్తే పక్కా ఇల్లు ఇస్తానన్నావు వాటిని అమలు చేసావా కూటమిగా ఏర్పడి మళ్లీ మీ ముందుకు వస్తున్నాడు చంద్రబాబు .అలాంటి వాడిని నమ్మకూడదు. సూపర్ సిక్స్ అంటూ మీ ముందుకు వస్తున్నాడు ఇంటింటికి కేజీ బంగారం అంటాడు .నమ్ముతారా పేదవాడి భవిష్యత్తు బాగుండాలన్న మన చదువులు మన పిల్లలు బాగుండాలన్న మన వ్యవసాయం బాగుండాలన్న మళ్లీ అవన్నీ జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని జగన్ పేర్కొన్నారు .175 కు 175 స్థానాలు తెలుసుకోవడం ఖాయం .సైకిల్ ఇంటి బయట ఉండాలి రాజు గ్లాసు సింక్ లో ఉండాలి ఫ్యాన్ ఇంట్లో ఉండాలి. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అన్నింటిలో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థుల్ని సామాజిక న్యాయానికి ఒక మార్గాన్ని చూపించింది వైఎస్ఆర్ పార్టీ మాత్రమేనని నువ్వు బచ్చా అంటున్న ఈ జగనేనని ఆయన పేర్కొన్నారు. దారుణమైన మోసాలు చేసే చంద్రబాబును నమ్మొద్దని, వాలంటీర్లు మీ ఇంటికి రావాలన్నా పేదల పథకాలు తిరిగి అమలు కావాలన్నా మన పిల్లలు చదువులు బాగుపడాలన్న మన ఆరోగ్యాలు బాగుండాలన్న రైతులకు బాగుండాలన్న ఫ్యాను గుర్తుకి రెండు బట్టలు నొక్కలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణను గుంటూరు పార్లమెంటు అభ్యర్థి కిలారి వెంకట రోశయ్యను పరిచయం చేస్తూ వారికి ఓటు వేయటం ద్వారా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలన తిరిగి పున ప్రతిష్టించేందుకు ప్రజలు సిద్ధమవ్వాలని పేర్కొన్నారు.

# ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి - కాపునాడు అధ్యక్షుడు రంగా



తుళ్లూరు మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి బలపరి చిన అభ్యర్థులను గెలిపించాలని కాపునాడు తాడికొండ నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి రంగారావు పిలుపునిచ్చారు సోమవారం తాడికొండ నియోజకవర్గంలోని ఫిరంగిపురం మండలం నుదురుపాడు మరియు కండ్రిక గ్రామాలలో కాపు సోదరీ సోదరీమణులతో భేటీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ జనసే,న బిజెపి, తెలుగుదే శం, పార్టీ లుబలపరిచిన ఉమ్మడి అభ్యర్థి గుంటూరు పార్లమెంటు సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ , తాడికొండ నియోజకవర్గ ఎన్డీఏకూటమి అసెంబ్లీ అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, లను తెలుగుదేశం సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు కాపు సోదరీ సోద రులు అందరూ సమిష్టిగా పోరాటం చేయాల్సిన అవసరం ఉంది అన్నారు రాక్షస ప్రభుత్వాన్ని, కూల దోచేందుకు నడుం బిగించాలని కోరారు. అభివృద్ధి సంక్షేమం రెండు కొనసాగాల ంటే అది ఎన్డీఏ తోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు ప్రతి ఒక్కరు అంకుటిత దీక్షతో ఉమ్మడి అభ్యర్థులు గెలుపు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తాటికొండ మండలం కాపునాడు అధ్యక్షులు బాదినేని వెంకట రావు , తుళ్లూరు మండల కాపునాడు అధ్యక్షులు పాలకాయల సురేష్ బాబు, నుదురుపాడు గ్రామ కాపు నాయకులు , గుర్రాల అయ్యప్ప, గుంటుపల్లి శంకర్, నిమ్మల నాగరాజు ,కండ్రిక కాపు నాయకులు చెక్క హనుమంత రావు , నల్లజర్ల అప్పయ్య, మండవ పెద్ద నరసింహ రావు , చెవిటికంటి చిన్న కోటేశ్వరావు, కాపు నాయకుల అందరిని కలిసి జనసేన తెలుగుదేశం బిజెపి బలపరిచిన ఉమ్మడి అభ్యర్థుల్ని అత్యధికమైన గెలిపించాలని కాపు సోదరీ సోదరీమణులకు విజ్ఞప్తి చేశారు

# పేదరికంలేని మంగళగిరిని అభివృద్ధి చేయాలన్నదే నా ప్రధాన లక్ష్యం - నారా లోకేష్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : గత 2019 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ మంగళగిరి నా సొంతమని భావించానని ప్రజలకు సేవ చేసి వారి మనసులు గెలవాలని నిర్ణయించుకున్నా,న ని నారా లోకేష్ అన్నారు .నాలుగు సంవత్సరాల 11 నెలల్లో తన సొంత డబ్బును ఖర్చు చేసి 29 రకాల సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశానని యువనేత నారా లోకేష్ అన్నారు. ఎన్ని కల. ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజ వర్గం దుగ్గిరాల మండలంలోని చుక్కపల్లి వారి పాలెం చినపాలెం ,శృంగారపురం గ్రామాల్లో సోమవారం యువ నేత నారా లోకేష్ పాల్గొన్నారు .తాడి బోయిన వారి పాలెంలోని గంగమ్మ తల్లి ఆశీస్సులను తీసుకుని చుక్కపల్లి వారి పాలెం. గ్రామంలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొ న్నారు. ముందుగా లూధరన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు జరిపారు .తదుపరి ప్రజల నుండి సమస్యల ను తెలుసుకున్నారు .ఈ సందర్భంగా యువనేత మాట్లాడుతూ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్య లను యువనేత దృష్టికి తెస్తూ వినతి పత్రాన్ని అందించారు. ప్రధానంగా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజ్ ,డొంక రోడ్ల సమస్యలను పరిష్కరిస్తానని నారా లోకేష్ ప్రజలకు హామీ ఇచ్చారు .అదేవిధంగా పనుల్లో భారం తగ్గిస్తానని అన్నారు .. ఆటో టాక్స్ ల భారం తగ్గించేందుకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని రుణాల అందిస్తానని తద్వారా ఆదాయం పెంచుతానని అని నారా లోకేష్ అన్నారు. నారా లోకేష్ మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్కే కనిపించకుండా పోతే నేను ప్రజల మధ్య ఉంటూ సేవ చేశానని అన్నారు. పాతికేళ్లుగా మంగళగిరి నియోజకవర్గం నకు ప్రాతినిధ్యం వహించిన కుటుంబాలు నేను చేసిన సంక్షేమములో పదవ వంతైన చేశారా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉంటేనే ఎంతో అభివృద్ధి చేస్తున్నానని, అధికారం ఇస్తే ఇంకా ఎంత చేయగలనో మంగళగిరి నియోజకవర్గం ప్రజలు ఆలోచించాలని అన్నారు .మంగళగిరి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని కసి పట్టుదల నాలో ఉన్నాయని లోకేష్ అన్నారు. పేదరికం లేని మంగళగిరిని అభివృద్ధి చేయాలన్నదే తన ప్రధాన లక్ష్యం అన్నారు .ఇప్పటికంటే రెట్టింపుగా కష్టపడి మంగళగిరిని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని లోకేష్ అన్నారు. శాసనస భ్యునిగా ఎన్నికయ్యాక మీ అందరితో శభాష్ అనిపించుకునేలా చెప్పిన పనులన్నీ చేస్తానని నారా లోకేష్ అన్నారు. కోవిడ్ తర్వాత ఈ ప్రాంతంలో పాదయాత్ర చేసి సమస్యలను తెలుసుకున్నానని అన్నారు .నిమ్మకూరును ఆదర్శంగా తీసుకుని భూగర్భ డ్రైనేజీని ఏర్పాటు చేస్తానన్నారు .కృష్ణానది నీటిని శుద్ధి చేసి సురక్షితమైన త్రాగునీటి నీ ప్రజలకు అందిస్తానన్నారు .తదుపరి నియోజకవర్గ వ్యాప్తంగా సిసి రోడ్ల నిర్మాణం చేపడతానని అన్నారు .బీసీ సోదరులకు కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని లోకేష్ చెప్పారు. మీ ఇంటి బిడ్డల భావించి తనను ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్ నుఅత్యధిక మెజార్టీతో గెలిపించాలని నారా లోకేష్ కోరారు .బటన్ నొక్కుడు పేరుతో పది రూపాయలు ఇచ్చి ?100 కొట్టేయడంలో జగన్ మాస్టర్స్ డిగ్రీ చేశారన్నారు .అందుకే ఆయన కటింగ్ అండ్ ఫిట్టింగ్ మాస్టర్ గా కొనియాడారు .కరెంటు చార్జీలు 9సార్లు ఆర్టీసీ చార్జీలు మూడుసార్లు పెంచి ప్రజలు నడ్డి విరిచారన్నారు . ఇంటి పన్ను చెత్త పన్ను నిత్యవసరదారులు పెంచి ప్రజలపై మోయ లేని భారాన్ని మోపారన్నారు .జగన్ పాలనలో దెబ్బతిన్న పేద మధ్య తరగతి ప్రజలను ఆదుకునేందుకు బాబు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించార అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ప్రభుత్వ ప్రైవేటు స్థాయి ఉపాధి రంగాల్లో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు .లక్షల రూపాయల ఖర్చు చేసి ఉన్నత చదు వులు చదివిన మన బిడ్డలు ఉద్యోగాల కోసం పొరుగురాష్ట్రాలకు వెళ్లాల్సి రావ డం చాలా విచార కరమని లోకేష్ అన్నారు .మంగళగిరి నియోజకవర్గం లో పరిశ్రమలను రప్పించి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్య తను నేను తీసు కుంటానని .ఈ సందర్భంగా. లోకేష్ పేర్కొ న్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనతో రాష్ట్ర ఆదా యం రెండున్నర రెట్లు పెరుగు తుంద న్నారు .ఆ డబ్బుతో ఇ ప్పటికంటే మెరుగైన సంక్షేమం అం దించడం రోడ్లు పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తా మని నారా లోకేష్ అన్నారు .రాష్ట్రంలో రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని ముఖ్యమంత్రి. 10 కిలోమీటర్ల ప్రయాణానికి కూడా హెలికాప్టర్ ఉప యోగిస్తు న్నారని అన్నారు. అధికారంలోకి వచ్చాక మూల ధన వ్యయాన్ని పెంచి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని లోకేష్ అన్నారు .ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కేసం నేని శ్రీ అనిత, పసుపులేటి శ్రీనివాసరావు, అంచే మారుతి వరప్రసాద్, కె .జస్వంత్, కంచర్ల మోహన్ రావు, వాసిరెడ్డి శ్రీనివాసరావు, కొండూరు ముత్తయ్య, యెళ్ళ జయలక్ష్మి ,పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, వు తుంబాక సాయి కృష్ణ ,కొండపనేని చటర్జీ ,ఉన్నం రూన్సీ, అశోక్,పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకాని స్వస్తిశాలలో కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు



పెదకాకాని మేజర్ న్యూస్ : సోమ వారం మండల కేంద్రమైన పెదకాకాని స్వస్తిశాలలో జరిగిన ప్రత్యేక ప్రార్థన లో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ ల ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తాడికొండ నియోజకవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి తాడికొండ శ్రావణ కుమార్ గారు గుంటూరు నియోజకవర్గం -1 తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి నజీర్ అహమ్మద్ లా విజయాన్ని కాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు స్వస్తిశాల నిర్వాహకులు డాక్టర్ రెవరెండ్ సామ్యూల్ కిరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రజలకు మంచి చేయాలని త్వరలో జరగనున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులకు విజయాన్ని చేకూర్చాలని ప్రార్థనలు నిర్వహించారు కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంసకర జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడటానికి యువత సిద్ధం



పెదకాకాని, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడానికి యువత సిద్ధంగా ఉన్నారని పొన్నూరు మాజీ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెదకాకాని గ్రామము లోని యాదవ పాలెంకు చెందిన వైసీపీ యువత నో తెదేపాలోకి పార్టీ కండు వాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ధూళిపాళ్ళ మాట్లాడుతూ వైకాపా హయాంలో యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకరంగా మారిందని,యువతకు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీతోనే యువత భవిష్యత్తు ముడిపడి ముడిపడిందని, గడచిన ఐదు సంవత్సరాలలో యువత ఉపాధికి ఉపయోగపడే ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయలేద న్నారు. అర కొర జీతాలతో ఇచ్చిన వాలంటీర్ల ఉద్యోగాలు తప్ప యువతకు వైకాపా ప్రభుత్వం చేసింది శూన్యమన్నారు.యువత భవితకు భరోసా ఇవ్వగలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, భావితరాల భవిష్యత్తుకు బాటలు వేయాలంటే చంద్రబాబు నాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించా లన్నారు. రాష్ట్రంలో, నియోజకవర్గంలో అధికార, ఆర్థిక బలంతో సాగుతున్న దోపిడీ పాలనకు చెక్ పెట్టాలంటే యువత ముందుకు రావాలన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపీ కూటమి విజయమే లక్ష్యంగా యువత పని చేయాలన్నారు. యాదవ పాలెంకు చెందిన దానబోయిన మహేష్ బాబు, ఆరుదల చింతయ్య, చింకా రాజగోపాల్, ఆరుదల కృష్ణ, దానబోయిన గోపిచంద్, దారం బాజీ బాబు, తోట రాజు, తుల్లిమిల్లి అజయ్, తోట కిరణ్, దానబోయిన భార్గవ్ రామ్, దానబోయిన వెంకటేష్, దానబోయిన బాలు, యల్లావుల ఈశ్వర్, దానబోయిన భాస్కర్, ఆరుదల భానుప్రకాష్, దానబోయిన వెంకయ్య, దానబోయిన అరవింద్ లపార్టీ కండువప్పి ఆహ్వానించారు. కార్యక్ర మములో మండల నాయకులు దర్శి భాస్కర రావు, కాజా అంకమ్మరావు, దానబోయిన శ్రీనివాసరావు, తోట నారయ్య, దానబోయిన చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ హాస్య నటునిగా బాపట్ల కు చెందిన పిన్నిబోయిన శ్రీమన్నారాయణ



పొన్నూరు మేజర్ న్యూస్ : హైదారాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన జాతీయస్థాయి నాటకోత్సవంలో ఉత్తమ హాస్య నటునిగా బాపట్ల వాసి, ప్రముఖ సినీ రంగస్థల నటుడు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ అవార్డు అందుకున్నారు. ఈ నెల 25 నుండి 27 వరకు హైదరాబాద్ రవీంద్రభారతిలో పరుచూరి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరుచూరి రఘుబాబు స్మారక 34వ జాతీయస్థాయి నాటకోత్సవంలో చెరుకూరి సాంబశివరావు రచనా దర్శకత్వంలో ప్రదర్శించిన ఉషోదయ కళానికేతన్ " జై జవాన్ – జై కిసాన్ " నాటకంలో గాలి శీను పాత్రను వేసి ఉత్తమ హాస్యనటుడు అవార్డును కైవసం చేసుకున్నాడు.. తన అద్వితీయమైన నటనతో ప్రేక్షకుల్ని కడుపుబ్బ నవ్వించారు. ఆయన హావభావాలు, నటనా కౌశలం చూసిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ హాస్య నటుడు అవార్డుకు శ్రీమన్నారాయణను ఎంపిక చేశారు. ప్రముఖ సినీ నటులు, మా అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మురళీ మోహన్, ప్రఖ్యాత నటుడు ఆర్.నారాయణ మూర్తి తదితర ప్రముఖుల చేతుల మీదుగా పిన్నిబోయిన శ్రీమన్నారాయణ అవార్డును, నగదు పారితోషికాన్ని అందుకున్నారు. కాగా శ్రీమన్నారాయణ ఉత్తమ హాస్య నటునిగా అవార్డును అందుకోవడం ఇది 90వ సారి అవటం విశేషం.

## జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు బైక్ ర్యాలీతో తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు



పొన్నూరు మేజర్ న్యూస్ : 21వ వార్డ్ వైస్సార్సీపీ మాజీ కౌన్సిలర్ షైక్ నయిామ్ బాషా ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జరిగింది జగన్ మోహన్ రెడ్డి నీ చూడాలని 21వార్డు వైస్సార్సీపీ అభిమానులు బారి సంఖ్య లో తరలి వెళ్లటం జరిగింది పార్లమెంట్ సభ్యులు గా కిలారి వెంకట రోశయ్య. శాసన సభ్యులు గా అంబటి మురళి కృష్ణ గెలుపు తథ్యం అని నయిామ్ బాషా అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగుతుందని దాన్ని పున ప్రతిష్టించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలని అంటే వైఎస్ జగన్మోహన్ రెడ్డి తిరిగి ముఖ్యమంత్రి నీ చేసుకోవాలని ఆయన కోరారు.

## ఆభరణాలకు అనుమతి పత్రాలు తప్పనిసరి



తెనాలి,మేజర్ న్యూస్: ఎన్నికల నియమావళి నిబంధనలో భాగంగా తెనాలి నియోజకవర్గ పరిధిలో చెంచుపేట,నందివెలుగు,పెదరావూరులలో రవాణా అధికారులు సోమవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. 50 వేలకు మించి నగదు,ఇతరత్రా ఉచితాలు రవాణా చేసే వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. అందులోభాగంగా 80 వాహనాలు నిసిచంగా పరిశీలించడం జరిగింది. ఆ తనిఖీలలో ఏ వాహనాలలో కానీ పరిమితికి మించి నగదు,ఉచితాలు పట్టుబడడం జరగలేదు. ఈ సందర్భంగా గుంటూరు ఎన్నికల సీజర్ మెనేజ్మెంట్ సిస్టం నోడల్ అధికారి కె.ప్రసాద్ మాట్లాడుతూ వాహన దారులకు అధికారులు విజ్ఞప్తి ఏమనగా పరిమితికి మించి నగదు, ఇతర విలువైన ఆభరణాలు తీసుకువెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన అనుమతి పత్రం ఎల్లప్పుడు వారి వద్దే ఉండాలన్నారు. లేనిచో వాటిని జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ తనిఖీలలో గుంటూరు ఆర్టిఓ ఎన్. గోపాల్, ఎంవిఐలు రాఘవరావు, విజయసారధి, మల్లీశ్వరి, సౌజన్య,అనిల్ కుమార్, మధుసూధనరావు,సిబ్బంది ఉన్నారు.

## ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రధాన సమస్యలను పరిష్కరిస్తా



తెనాలి, మేజర్ న్యూస్: ఆంధ్రప్యారీస్ తెనాలి అసెంబ్లీకి ఇండిపెండెంట్ అభ్యర్థిగా యంద్రపాటి అశోక్ కుమార్ విజిల్ గుర్తుతో ముందుకు వచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజ్యాంగాన్ని మార్చివేస్తామని, రిజర్వేషన్లు తీసివేస్తామని, పాలకవర్గాలు సంకేతాలు అందజేస్తున్నారని, ఇవే జరిగితే పేద బడుగు, బలహీన, నిమ్న వర్గాలు, తమ స్వతంత్ర హక్కులను కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని, వీటిని కాపాడుకునేందుకు, రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు, తాను ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని, తన అభ్యర్థిత్వాన్ని బలపరిచి గెలిపించాలని,ఆయన కోరారు. పౌర హక్కులకు భంగం కలగకుండా,కాపాడుకోవాల్సిన అవసరం ఏర్పడిందని, దీనిని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. రాజ్యాంగ ప్రక్రియలో మానవ హక్కులు సాధించుకునేందుకు చట్టసభలే వేదికలన్నారు. ఎన్నికల కమిషన్ తనకు విజిల్ గుర్తు కేటాయించిందని, రియల్ గుర్తుకు ఓటు వేసి తననుగెలిపించాలని, ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ప్రధానంగా ఉన్న ప్రధాన సమస్యలైన ట్రాఫిక్,డ్రైనేజ్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.

# జగన్ పని అయిపోయింది ఎన్డీఏ కూటమి విజయం ఖాయం



పెదకాకాని, మేజర్ న్యూస్: జగన్ ప్రభుత్వం పని అయిపోయిందని త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు 175 ఎమ్మెల్యే,25 పార్లమెంట్ స్థానాలలో విజయం సాధించడం తధ్యమని మండల జనసేన పార్టీ అధ్యక్షులు వీరెళ్ల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన పెదకాకాని విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వీరెళ్ల మాట్లాడుతూ 2019లో వైసిపికి ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చి అధికారంలో కూర్చోబెడితే రాష్ట్రం లోని ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను అన్ని విధాలుగా ఆర్థిక ఇబ్బందులు గురిచేసిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీని ప్రజల ఓడించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. గత మూడు రోజుల క్రితం మండల పరిధిలోని కొప్పురావూరు గ్రామంలో జనసేన పార్టీకి చెందిన 150 కుటుంబాలు జనసేన నుండి వైసీపీలోకి వచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇలాంటి తప్పుడు ఆరోపణ చేసే వారిపై చట్టపరంగా చేయడానికి వెనుకాడబోమని అన్నారు. కార్యక్రమంలో కొప్పురావూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు సోమిశెట్టి పాండు, మండల కార్యదర్శి విన్నకోట సుబ్రమణ్యం, బండారు శ్రీనివాసరావు,తోకల మురళి, వడ్రాణం సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పొన్నూరు ప్రజలకు క్షమాపణ చెప్పాలి - ధూళిపాళ్ల



పొన్నూరు మేజర్ న్యూస్ : గత 5ఏళ్లలో సాగించిన దోపీడికి నయవంచకను సమాధానం చెప్పిన తర్వాతే ఓట్లు అడగాలని మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గత 5 ఏళ్లుగా ఒక్క అభివృద్ధి పని చేయకుండా ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ఆయన నిలదీశారు. ఓట్ల కోసం పొన్నూరు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇక్కడి ప్రజలకు క్షమాపణ చెప్పాలని పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం-జనసేన-బీజేపీ ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో జగన్ చెప్పిన మాయమాటలు నమ్మి ఓట్లు వేసిన పొన్నూరు ప్రజలను సీఎం జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మోసం చేశారని.. నియోజకవర్గాన్ని దోపిడీలకు, అవినీతికి, అక్రమాలకు, హత్యలకు, దాడులకు చిరునామాగా మార్చారని ఆయన ఆరోపించారు. దళితుడైన బియ్యం వ్యాపారి బర్నబాసుని వైసీపీ రేషన్ మాఫియా హత్య చేసినట్లు ఆధారాలున్నా పట్టించుకోలేదని.., అదే రేషన్ మాఫియా బాషా అనే మార్కెట్ యార్డు ఉద్యోగిని లారీతో ఢీ కొట్టి చంపేసిందని, చేబ్రోలు మండలంలో వికలాంగుడిని అధికారపార్టీ నాయకులు పొట్టనబెట్టుకున్నా చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల గురించి మాట్లాడే ముఖ్యమంత్రి జగన్ అనుమర్లపూడిలో దళితులకు చెందిన రూ.50 కోట్లు విలువైన భూమిని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తన బినామీ పేర్లతో రాయించుకుంటే ఏం చేస్తున్నారని ధూళిపాళ్ళ నరేంద్ర ప్రశ్నించారు. పొన్నూరు నియోజకవర్గంలో మట్టి మాఫియా, రేషన్ మాఫియా, గ్రావెల్ మాఫియా, గంజాయి మాఫియా, లిక్కర్ మాఫియా ఇలా అన్ని మాఫియాలను పెంచి పోషించారని.. 5 ఏళ్లలో అభివృద్ధి లేదుగాని దోపిడీ మాత్రం పెరిగిపోయిందని ధూళిపాళ్ళ నరేంద్ర ఆరోపించారు. రైతులకు పంట నష్టపరిహారం చెల్లించడంలోనూ వైసీపీ నాయకులు దోపిడీకి పాల్పడ్డారని.. ఆర్బీకే కేంద్రాల్లో ధాన్యం, జొన్న, మొక్క జొన్న కొనుగోళ్లలోనూ చేతివాటం ప్రదర్శించి రైతులను వేధించారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మండిపడ్డారు. సీఎం జగన్ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య దగ్గర కప్పం కట్టించుకొని దోపీడీకి లైసెన్స్ ఇచ్చేశారని.. అక్రమాలు ఆపాలనే ఆలోచన జగన్ కు ఉంటే ఇవన్నీ జరిగేవి కావన్నారు. జీబీసీ రోడ్డు విస్తరణ పేరుతో 150 మంది అమాయకుల భవనాలు కూల్చేసి ఇంతవరకు టీడీఆర్ బాండ్లు ఇవ్వలేకపోయారని.. ఆఖరికి దేవుడి సొమ్మును కూడా దోచుకున్నార న్నారని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆరోపించారు. ఈ ఐదేళ్లలో ఈ నియోజకవర్గంలో జరిగిన అరాచకా లు, దోపిడీ, హత్యలకు ముఖ్య మంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్తసీసాలో పాత సారా అనే మాదిరిగా వైసీపీ మేనిఫెస్టో ఉందన్న దూళిపాళ్ళ నరేంద్ర కుమార్.. మేనిఫెస్టోతో మరోసారి జగన్ మోహన్ రెడ్డి ప్రజల ను మోసం చేయాలని చూస్తున్నా రని.. ఐదేళ్లకు 500 పెన్షన్ పెంచడమేంటని ప్రశ్నించారు. ప్రజలు మాకు ఒక్క ఓటు వేస్తే నెలకు రూ.4వేలు పెన్షన్ ఇస్తామని తెలిపారు. మోసం చేయడం అనేది జగన్ రక్తంలోనే ఉందని మద్యనిషేధం చేస్తానన్నవాడు అదే మద్యం అమ్మకాలను ప్రోత్సహించారడని.. ఇప్పుడు ఏముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతు న్నాడని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ నిలదీశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి సుచరితకు మాదిగ మహాసేన మద్దతు



గుంటూరు, మేజర్ న్యూస్ : తాడికొండ నియోజక వర్గంలో మాదిగలు అందరి మద్దతు సుచరితమ్మకే ఉంటుందని మాదిగ మహాసేన వ్యవస్థాపక అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్ చెప్పారు తాడికొండ నియోజకవర్గంలో మాదిగ మహాసేన వైస్సార్సీపీకి మద్దతుగా రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఈరోజు తాడికొండ నియోజకవర్గం, మేడికొండూరు మండలం, పేరేచర్ల గ్రామంలో నేడు ప్రచారం మరియు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానికు లు మాదిగ మహాసేనకి సంఘీభావం తెలియపరిచారు అదేవిధంగా మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను జగన్మోహన్ రెడ్డి గారు మాదిగలకు అందించిన సంక్షేమ పథకాలను దీంట్లో ముదిరించడం జరి గింది అని ప్రతి మాదిగ పల్లెలో జగన్మో హన్ రెడ్డి గారు మాదిగలకు చేసిన పథకాలు వివరిస్తూ ప్రతి గడప గడపకు తిరిగి ప్రతి మాదిగ కుటుంబానికి కరపత్రం పంచి మరలా జగన్ మోహన్ రెడ్డి గారిని సీఎం గా గెలిపించుకోవాలని తెలియపరచడం జరిగింది ,అదేవిధంగా మాదిగ మహాసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు కూచిపూడి గోపి మాట్లాడుతూ టిడిపి నేతలది పెత్తందారి స్వభావం తెలుగుదేశంలో పార్టీలో ఏ మాదిగ కుటుంబానికి భవిష్యత్తు ఉండ దని ఆ పార్టీ నేతలు అందరూ ది పెత్తందారి మనస్ఫత్వ్మని అని మాదిగల జీవితాలు బాగుండాలంటే మరల వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మాదిగలకు మంచి భవిష్యత్తు ఉండాలంటే వైసిపి రావాలని అని అన్నారు కార్యక్రమంలో , మాది మహాసేన సలహాదారు లు మల్లవరపు రవిరాజా,మాదిగ మహాసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు కూచిపూడి గోపి, తాడికొండ నియోజకవర్గ అధ్యక్షులు అంకాల వెంకటేశ్వర్లు, కుక్కమాళ్ళ సుబ్బారావు, దేవరకొండ రత్న, కావూరి జోషి, కోలా వెలగనిరాజు, కోలా యిర్మీయా, అరుమాళ్ళ మరియాదాస్, డవల్ల మాణిక్యారావు దశనపల్లి విక్టర్, ఈపూరి తిరుపతి రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులతో సరదాగా డ్యాన్స్ చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తన పుట్టినరోజు అయినప్పటికీ, ప్రజల మధ్యనే ఉంటూ, వారి సమస్యలను తెలుసుకుంటూ.. విలువైన ఎన్నికల సమయంలో ప్రచార కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. బొల్లాపల్లి మండలంలోని, పలు తండాల్లో అడవితల్లి బిడ్డలు గిరిజనుల మధ్య పుట్టినరోజును జరుపుకున్నారు. ఈ సందర్భంగా గిరిజనుల మహిళలతో కలిసి సరదాగా డాన్స్ చేశారు. ప్రజల్లో నుంచి పుట్టిన నాయకుడిగా శ్రీకృష్ణదేవరాయలు ఈరోజు కొనియాడబడ్డారు.

# తెనాలిలో సినిమా దర్శకుల దినోత్సవం



తెనాలి,మేజర్ న్యూస్:ఆంధ్రరాష్ట్రానికి చెందిన తొమ్మిదిమంది సినీ దర్శకులను మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ మే 4 న దర్శకుల దినోత్సవం సందర్భంగా సత్కరిస్తున్నట్లుగా ‘మాబి ఎపి’ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా తెలిపారు. స్థానిక రత్న ఫార్చ్యూన్ మా మండపంలో సోమవారం ఏర్పాట చేసిన వివేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దర్శక దిగ్గజం స్వర్గీయ దాసరి నారాయణ రావు జన్మదినం సందర్భంగా దాసరి స్మారక పురస్కారాన్ని జాతీయ అవార్డు)గ్రహీత అంకురం, మౌనం, శ్రీకారంలాంటి చిత్రాల దర్శకుడు సి. ఉమామహే శ్వరావుకు అందజేస్తున్న ట్లుగా చెప్పారు. అలాగే దాసరి నారాయ ణరావు వద్ద అనక చిత్రాలకు పనిచేసిన అనుతరం 40 సినిమాలకు దర్శకత్వం వహించిన భరత్ పారేపల్లి కూడా దాసరి పురస్కారాన్ని అందుకోనున్నట్లుగా చెప్పా రు. సూపర్ స్టార్ కృష్ణ పురస్కారాన్ని దర్శకుడు బోయపాటి కామేశ్వరరావుకు అందిస్తు న్నామని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన దర్శకులులు అచ్చన శ్రీనివాసప్రసాదవ్, ఓం సాయి, బి.సోమ సుందరం, ‘డాడీ’ శ్రీనివాస్, చలువాలి శివ ప్రసాద్, సువశ్రీ ముఖర్జీలు ను మాబి ఎపి సత్కరిస్తుందన్నారు. ఈ వేడుకలకు అతిథులుగా హీరోయిన్లు దివిజ, మౌనిక రెడ్డి, ముంబయి హీరోయిన్లు. ఎపి ఫిలిమ్ , డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీనివాస నాయక్ పాల్గొంటున్నట్లుగా దిలీప్ రాజా వివరించారు. ఆహ్వాన కమిటి చైర్మన్, కుమార్ పంప్స్ అదినేత కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో సినీపరిశ్రమను అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందన్నారు. ఈ నేపథ్యంలో మా ఎపి ఆధ్వర్యంలో సినిమా దర్శకుల దినోత్సవ వేడుకలను జరిపించడం తెనాలికే గర్వకారణం అన్నారు. తెనాలికి చెందిన సీనియర్ నిర్మాత నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ సాంస్కృతిక రాజధానిగా పిలవబడుతున్న ఆంధ్రప్యారిస్ తెనాలిలో సినీ ప్రముఖులకు దర్శకుడు దాసరి నారాయణరావు పేరట మా ఎపి సత్కరించడం ఆంధ్ర దర్శకులును గౌరవించడమే అన్నారు. ఎపిలో సినిమాల నిర్మాణం జరగాలంటే తగిన మౌలిక సదుపాయాలను కలిపించాలని అన్నారు. విలేకరుల సమావేశంలో ఆహ్వాన కమిటీసబ్యుల సినీనటులు వేమూరి విజయ్ భాస్కర్, మిలటరీ ప్రసాద్, దర్శకుడు రత్నాకర్, యం. శ్రీకాంత్, వెంకీ రావణీ, ఇంటూరి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

# మల్లిక స్పయిన్ సెంటర్ డా నరేష్ బాబు థామస్ వైట్ క్లవుడ్ అవార్డ్



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ : ప్రముఖ సీనియర్ స్పయిన్ సర్జన్ మరియు మల్లిక స్పయిన్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జె నరేష్ బాబు స్కోలియోసిస్ రీసెర్చ్ సోసైటీ ప్రతిష్టాత్మక థామస్ వైట్ క్లవుడ్ అవార్డ్ ను గెలుచు కున్నారు . శాన్ డియాగో, కాలిఫోర్నియాలో జరిగిన 31వ స్కోలి యోసిస్ రీసెర్చ్ సొసైటీ ఐ ఎం.ఏ. ఎస్.టీ కాన్ఫరె న్స్లో ప్రపంచవ్యాప్తంగా సమర్పించిన 1500 పేపర్లలో 100 పోడియం ప్రదర్శన కోసం ఎంపిక చేయబడ్డాయి. వీటిలో టాప్ 15 ప్రతిష్టాత్మక వైట్‌క్లౌడ్ అవార్డుకు ఎంపికయ్యాయి. ఈ సంవ త్సరం అవార్డుకు నామినేట్ చేయబడిన ఏకైక భారతీయ పరిశోధన. యాధృచ్ఛికంగా, ఇప్పటివ రకు ఈ అవార్డుకు ఎంపికైన రెండవ భారతీయ పరిశోధన ఇది. జడ్జ్ ల బృందం మరియు నిపుణు లైన ప్రేక్షకుల పోల్ ఆదారం గా ఉత్తమపరిశోధన ఎంపిక జరిగింది. డాక్టర్ నరేష్ బాబు పరిశోధన మొదటి స్థానంలో నిలిచి భారతదేశం నుండి మొదటిసారిగా అవార్డును పొందిన అరుదయిన గుర్తింపు పొందింది, చైనా పరిశోధన రెండో స్థానంలో నిలవగా, నెదర్లాండ్స్ పరిశోధన మూడో స్థానంలో నిలిచాయి. డాక్టర్ నరేష్ యొక్క అధ్యయ నంలో తరచుగా మెడలో స్పాండి లైటిస్ లక్షణాలు ఉన్నప్పటికి ఎం.ఆర్.ఐ లో ఎటువంటి వత్తిడి లేకుండా ఉండడం గమనించారు. ఇటువంటి 15 మంది రోగులపై దృష్టి సారించారు. వీరందరికీ పడుకుని తీసుకున్న ఎం ఆర్ ఐ తో పాటు వినూత్న పద్ధతిలో కూర్చొని వున్నప్పుడు, మెడ ముందుకు మరియు వెనుకకు వంచి నప్పుడు (4 పొసిషన్ లలో) ఎంఆర్ఐ పరిక్ష నిర్వహించారు. ఈ విదానం ద్వారా రోగి తల బరువు మరియు కదలికల ప్రభావం మెడలోని నరాల పై ఏ మేరకు అదనపు వత్తిడిని కలిగిస్తుందో పరిశీలించారు. అనూహ్యంగా వీరం దరీలా కూర్చుని ఎం.ఆర్.ఐ స్కాన్ చేసినప్పుడు నరాలపై తీవ్రమయిన వత్తిడి కలగడం గుర్తిం చారు. ఈ విషయాలు ప్రపంచం లోనే మొట్టమొ దటిది సారిగా ఈ పరిశొధనలో కనుగొనటం విశేషం. ఈ సంచలనాత్మక పరిశో ధన ద్వారా సర్వైకల్ స్పాండిలైటిస్‌కు సంబంధించి ఇప్పటి వరకు ప్రపంచానికి తెలియని అనేక అంశాలు వెలుగు లోనికి రావడమే కాకుండా, వెన్నెముక పరిశోధనలు అభివృద్ధి చేయడంలో డాక్టర్ నరేష్ యొక్క అంకితభావం మరియు రంగానికి చేసిన కృషికి తగిన గుర్తింపు లభించి నట్లయింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ విలేకరులతో వివరిస్తూ ఇప్పటి వరకు, మెడ మరి యు నడుము నొప్పికి కారణాన్ని గుర్తించడానికి సాధారణ ఎం ఆర్ ఐరోగి పడుకున్నప్పుడు చేస్తారు. కానీ ఎక్కువ సంధర్భాలలో చాలా మందికి పడు కున్నప్పుడు ఎటువంటి నొప్పిని రాదు. కూర్చోవ డం, నిలబ డడం మరియు నడవడం మాత్రమే వారికి నొప్పిగా ఉంటుంది. సాధారణ ఎమ్మారై లో, పడుకోవడం తప్ప మరే ఇతర స్థితిలో వాటిని పరిశీలించడం సాధ్యం కాదు. కానీ మల్లిక స్పయిన్ సెంటర్ లో అందుబాటులోకి వచ్చిన డైనమిక్ ఎం ఆర్ ఐ ద్వారా నిలబడి, కూర్చొని, వంగి మరియు కదలిక లలో కూడా ఎం.ఆర్.ఐ నిర్వహించే సౌల భ్యం వుంది. దక్షిణ భారతదేశంలోనే ఇది మొట్టమొ దటి మరియు ఏకైక సదుపాయం కావడం విశేషం.

# ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన నారా లోకేష్

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం లోని చిన్నపాలెం శృంగార పురం గ్రామాల్లో సోమవారం యువ నేత నారా లోకేష్ ప్రచారాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జరిగిన ప్రచా రంలో భాగంగా గ్రామ సమస్యలను తెలుసుకున్నా రు. గ్రామాల్లో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో నారా లోకేష్ మాట్లాడుతూ వైసీపీ నాయకులకు తెలిసింది రౌడీయిజం మాత్రమేనని ప్రజలంతా అప్రమత్తంగా ఉండి రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని యువ నేత నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు గ్రామాల్లో నిర్వహిం చిన రచ్చబండ సభల్లో మాట్లాడుతూ తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక ఐదేళ్లు అహర్నిశలు కష్టపడి మంగళగిరి రూపురేఖలు మారుస్తానని అన్నారు .ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటానని అన్నారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు నా వద్దకు రావాల్సిన పనిలేదని నేనే ప్రజల చుట్టూ తిరిగి సేవలందిస్తానని లోకేష్ అన్నారు .చంద్ర బాబు, పవనన్న తో పోరాడి నియోజకవర్గ అభివృ ద్ధికి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని అన్నారు .గత ఎన్నికల్లో ఓటమి పాలయ్యాక నాలో కసి



పెరిగిందని మంగళగిరి ప్రజలు మనసు గెలవాలనే నిర్ణయించుకున్నాను అన్నారు .సొంత డబ్బుతో 29 సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశాన న్నారు. పాతికేళ్ళు ప్రాతినిధ్యం వహించిన వారు కనీసం సిమెంటు బల్లైనా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు .నేను చేసిన సంక్షేమంలో పదోవంతమైన చేయగలిగారా అని ప్రశ్నించారు. మంగళగిరి నా సొంత మనుకుని సేవ చేస్తున్న ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే రెట్టింపు ఉత్సాహంతో కష్టపడి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మంగళగిరిలో పేదరికం లేకుండా చూడాలన్నదే ప్రధాన లక్ష్యం అన్నారు .జగన్ కు శవ రాజకీయాలంటే ఇష్టమని అన్నారు .2014లో తండ్రి శవంతో 2019లో బాబాయి శవంతో రాజకీయ లబ్ది పొందారన్నారు. ఇప్పుడు పెన్షన్లు ఇవ్వకుండా 32 మంది అమాయక వృద్ధులను చంపి వారితో రాజకీయం చేయాలని చూస్తున్నారన్నారు. ఒక నెల ఓపిక పట్టండి 3000 పెన్షన్ 4వేలకు పెంచి వాలంటీర్లతో ఇళ్ల వద్ద అందజేస్తామని నారా లోకేష్ అన్నారు. జగన్ హయాంలో అడ్డగోలుగా పన్నుల భారం మోపటంతో ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీ రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు .వైసీపీ ప్రభుత్వం వచ్చాక దళితులపై దాడులు పెరిగాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనిత ,వాసిరెడ్డి శ్రీనివాసరావు గూడూరు వెంకటరావు పసుపులేటి శ్రీనివాసరావు సాయి కృష్ణ పాటిబండ్ల కృష్ణ ప్రసాద్, మొవ్వ చంద్రశేఖర రావు ,కొండూరు ముత్తయ్య పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కే ఎమ్మార్పీఎస్ మద్దతు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకే ఎమ్మార్పీఎస్ మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ స్పష్టం చేశారు. సోమవారం జే కే సి కళాశాల రోడ్డులోని వైసిపి ప్రతిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి గెలుపు పేద ప్రజల గెలుపుగా భావించి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న సమయంలో ఎంఆర్పిఎస్ వర్గీకరణ సంబంధించి జరిగిన ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచి వేశారని గుర్తు చేశారు. అలాంటి చంద్రబాబు నాయుడు మరల సీఎం అయితే మాదిగల మనుగడ కష్టమని చెప్పారు. మంద కృష్ణ మాదిగ పై చంద్రబాబు నాయుడు అనేక కేసులు పెట్టి వేధింపులకు గురిచేశాడని సూచించారు. అలాంటి వ్యక్తికి (ఎన్ డి ఏ కూటమికి) మద్దతు ఇవ్వాలని మంద కృష్ణ మాదిగ పిలుపు ఇవ్వడం బాధాకరం అన్నారు. మాదిగలు అందరూ ఐక్యంగా వైసీపీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ప్రత్తిపాడు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ గెలుపుకు మాదిగ కులస్తులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు మాట్లాడుతూ... మాదిగలను మోసం చేయటానికి ఎన్ డి ఏ కూటమి వస్తుందని... వారిని నమ్మి ఓటు వేస్తే ఇబ్బందులు పడతామని చెప్పారు. ఎన్డీఏ కూటమి కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మాదిగలపై ఉందన్నారు. బలసాని కిరణ్ కుమార్ గెలుపు కు మాదిగ కులస్తులు ఇతర కులస్తులను కలుపుకొని ముందుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కారసాల భవాని, కవిత, బుర్రె ప్రకాష్, కాకుమాను సోమయ్య, పల్లె పోగు పాపారావు, బెనర్జీ, సరిత, బిరుదు శేఖర్ బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి నుండి తెలుగుదేశం పార్టీలో చేరిక



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండ లంలోని పెదపాలెం గ్రామానికి చెందిన పలు వైకాపా పార్టీ నాయ కులు, నూతలపాటి మనోహర్ ప్రసాద్,, బోడ పాటి మధుసూదన్ రావు, దోప్పలపూడి శ్రీనివాస రావు, తలశిల దేవేంద్ర, బోడపాటి రవీంద్ర, నూతి వెంకటేశ్వర్లు, వెల్చూరి సాంబశివరావు, వెల్చూరి కేశవరావు,వెల్చూరి నాగేశ్వరరావు, వెల్చూరి పరిశుద్ధ రావు, గుంటుపల్లి కోటేశ్వరరావు, గుంటుపల్లి వెంకటేశ్వర్లు, పుట్లూరి శ్రీరామయ్య, మైలా బాబురావు, జూటు బొల్లయ్య, తలపల వెంకట సుబ్బయ్య, ఈ రోజు లిపొన్నూరు నియెజిక వర్గ తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి శ్రీ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీలో చేరటం జరిగినది.ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబూరావు, పెదపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు మైల రాజు, సముద్రాల ఆశీర్వాదం, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# వైసీపీ అభ్యర్థికి బిగ్ షాక్

గుంటూరు, మేజర్ న్యూస్ : పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు బిగ్ షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం. అంబటి మురళీకృష్ణపై కేసు నమోదైంది. ఆయనపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీన ఆదేశించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ పొన్నూరు పట్టణంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాపై తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా గుంటూరు కలెక్టర్‌ను సీఈవో ఆదేశించారు. కలెక్టర్ విచారణలో అంబటి మురళీకృష్ణ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారించారు. దీంతో పొన్నూరు పట్టణ పోలీసులను కేసు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. నలుగు రోజుల క్రితమే పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచినట్లు కూడా నిర్ధారించారు. దీంతో చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. వారం రోజులు గడవక ముందే మరోసారి అంబటి మురళిపై చర్యలకు ఆదేశించింది ఎన్నికల కమిషన్.

# క్రీస్తు బోధనలు మానవాళికి మార్గదర్శకం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'ఏసుక్రీస్తు బోధనలు మానవ మనుగడకు మార్గదర్శకం. ఏసు బోధించిన శాంతి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలి.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. పెదకాకానిలో జరుగుతున్న క్రీస్తు స్వస్తిశాల ప్రార్ధనల కార్యక్రమంలో పెమ్మసాని సోమవారం పాల్గొన్నారు. కార్యక్రమంలో సంబంధిత పాస్టర్ల నుంచి పెమసాని ఆశీర్వాదం అందుకు న్నారు. ప్రజా సంక్షేమం కోరే వ్యక్తులకు ఆ ప్రభువు దీవెనలు ఎల్లప్పుడూ అందజేస్తారని, సాటి మనుషుల మేలు కోసం ప్రయత్నించే నాయకులకు ఎప్పుడు మంచే జరుగుతుందని ఈ సందర్భంగా పాస్టర్లు తెలియజేశారు. ఈ ప్రార్ధన కార్యక్రమంలో ఆయనతోపాటు పొన్నూరు నియోజకవర్గ అసెంబ్లీ టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, తాడికొండ నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నశీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# మే 2 నుంచి ఐదు వరకు పింఛన్ల పంపిణీ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మే 1 నుండి 5 వరకు పించన్ల పంపిణీ పించన్ల కోసం సచివాలయాలకు వచ్చే అవ సరం లేకుండా ప్రభుత్వ మార్గదర్శ కాల మేరకు ఇంటి వద్దకే వచ్చి అందించడం జరుగుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ,రాష్ట్ర ప్రభుత్వం మే, జూన్ నెలల సామాజిక భద్రతా పించన్ లను బ్యాంక్ ఖాతాల్లో జమ, కొందరికి ఇంటి వద్దనె అందించాలని మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. గుంటూరు నగరంలోని పించన్ దారులకు 75 శాతం వారి బ్యాంక్ అకౌంట్ లకు జమ చేయడం జరుగుతుందని,మిగిలిన 25 శాతం మందికి బిఎల్ఓ విధులు లేని సచివాలయ కార్యదర్శులు, మహిళా పోలీసులు, ఏఎన్ఎంల ద్వారా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేస్తారని తెలిపారు. మే 1వ తేదీ నుండి 5వ తేదీలోపు పంపిణీ పూర్తి చేసేలా నోడల్ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులు యాక్షన్ ప్లాన్ సిద్దం చేసుకోవాలని ఆదేశించారు. పించన్ నగదు బ్యాంక్ నుండి తెచ్చేప్పుడు, పంపిణీ చేసే సమయంలో తప్పనిసరిగా ఆథరైజేషన్ లెటర్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

# పోస్టల్ బ్యాలెట్ ల ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం ఈవిఎంల కమిషనింగ్, పోస్టల్ బ్యాలెట్ ల ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాట్లను ఏసి కాలేజిలో వేగంగా పూర్తి చేయాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కీర్తి చేకూరి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఏసి కాలేజిలో జరగనున్న ఈవిఎంల కమిషనింగ్, పిఓలకు శిక్షణ, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాట్లపై అధికారులతో కలిసి కమిషనర్, ఆర్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఇ% ఆర్ఓ మాట్లాడుతూ, గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఈ నెల 3,4 తేదీల్లో ఈవిఎంల కమిషనింగ్ కు ఏసి కాలేజిలో ఏర్పాట్లను వేగంగా చేపట్టాలన్నారు. అలాగే 5,6 తేదీల్లో జరిగే పిఓ, ఏపిఓలకు శిక్షణ తరగతులకు, 5 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ కు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఏఆర్ఓ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏసిపి మురళి, డిఈఈ రమేష్ బాబు, మేనేజర్ ఎస్ఎన్ ప్రసాద్, సూపరిండెంట్ పద్మనాభరావు, ఏఈ సునీల్ కుమార్ పాల్గొన్నారు.

# వైసీపీ అభ్యర్థికి బిగ్ షాక్.. ఈసీ కీలక ఆదేశాలు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణకు బిగ్ షాక్ ఇచ్చింది ఎన్నికల సంఘం. అంబటి మురళీకృష్ణపై కేసు నమోదైంది. ఆయనపై చర్యలు తీసుకోవాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీన ఆదేశించారు. ఈ నెల 13వ తేదీన ఎన్నికల ప్రవ ర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ పొన్నూరు పట్టణంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాపై తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ ప్రధాన ఎన్నికల కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా గుం టూరు కలెక్టర్‌ను సీఈవో ఆదేశించారు. కలెక్టర్ విచారణలో అంబటి మురళీకృష్ణ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారించారు. దీంతో పొన్నూరు పట్టణ పోలీసులను కేసు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. నాలుగు రోజుల క్రితమే పొన్నూరు వైసీపీ అభ్యర్థి అంబటి మురళీ కృష్ణ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంచినట్లు కూడా నిర్ధారించారు. దీంతో చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు సీఈవో ఆదేశాలు జారీ చేశారు. వారం రోజులు గడవక ముందే మరోసారి అంబటి మురళిపై చర్యలకు ఆదేశించింది ఎన్నికల కమిషన్.

# గుంటూరు తూర్పుని గంజాయి హబ్ గా మార్చిన ఎమ్మెల్యే ను తర్మిద్దాం - మొహమ్మద్ నసీర్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల ప్రచారం లో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 12 డివిజన్ ప్రాంతంలో 11వ రోజు ప్రజా దీవెన యాత్రలో ఇంటింటికి తిరుగుతూ కూటమి పార్టీ మేనిఫెస్టోని ప్రజలకి తెలియచేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం కూటమి %మీూా% అభ్యర్థి మొహమ్మద్ నసీర్ గారు మాజీ శాసన మండలి చైర్మన్ షరీఫ్ ఈ సందర్బంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు లో ఈ రోజు ఏ ప్రాంతకీ వెళ్లిన ప్రజలు వారి సమస్యలను తెలియచేస్తున్నారని వైసీపీ ప్రభుత్వం లో నియోజకవర్గం ని నాశనం చేసారంటు బాధను వ్యక్తం చేస్తున్నారాని ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం లో ఏ ప్రాం తంలోకి వెళ్లిన గంజాయి విచ్చలవిడిగా దొరుకు తుందని యువత భవిష్యత్తు నాశనం చేస్తున్న వైసీపీ నాయకులు కి తగిన బుద్ధి చెప్తామిని ప్రజలు తెలియచే స్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే గంజాయి లేకుండా కట్టడి చేస్తామని తెలియచేసారు ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ సలీం ,క్లస్టర్ MD హఫీజ్, కార్పొరేటర్ చీష్టి, జనసేన నాయకులు కొణిదెల దుర్గ ప్రసాద్, రాజేష్, బద్రి,అన్వర్ పాల్గొన్నారు

# కిలారి... భారీ మెజారిటీ పైనే గురి - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రానున్న ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యేగా నూరి ఫాతిమా, గుంటూరు ఎంపీగా కిలారి రోశయ్య గెలుపు నల్లేరుపై నడకేనని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో భారీ మెజారిటీ పైనే తాము గురి పెట్టినట్లు ఆయన వెల్లడించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి ప్రభాత ఎన్నికల ప్రచార భేరి కొనసాగుతోంది. సోమవారం ఉదయం 6 గంట లకు నగరపాలకసంస్థ పరిధిలోని 55వ డివిజన్‌లో ఆయన విస్తృతంగా పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ ఆధ్వర్యంలో బొంగరాలబీడు అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రచారం ప్రారంభించిన అప్పిరెడ్డికి స్థానికుల నుంచి అనూహ్య ఆదరణ లభించింది. మహిళల మంగళ హారతులు, కార్యకర్తల కోలాహలం, అభిమానుల ఆనందోత్సాహాల నడుమ డివిజన్ ఆసాంతం ఇంటింటికీ తిరుగుతూ ఇటు పార్టీ శ్రేణుల్లో నూతనోత్సా హం నింపడమే కాక అటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాల్సిన చారిత్రక అవసరంపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. మీ అమూల్యమైన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూరి ఫాతిమా, గుంటూరు ఎంపీగా కిలారి రోశయ్యకు భారీ ఆధిక్యత కట్టబెట్టాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.

**పేదల భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలు**

ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రానున్న ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు జరిగే సాధారణ ఎన్నికలు కావని లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. వచ్చే 5 ఏళ్లలో ఇంటింటి అభివృద్ధిని, ప్రతి పేదవాడి భవిష్యత్తును నిర్దేశించే చారిత్రాత్మక ఎన్నికలన్న వాస్తవాన్ని ప్రతి ఒక్కరూ కూడా గుర్తించుకోవాలని ఆయన కోరారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపే.. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపే.. అన్నది ప్రతీ ఒక్కరూ గుర్తించాలని సూచించారు. ఇది తాము చెబుతున్న మాట కాదని.. చంద్రబాబు గత చరిత్ర చెబుతున్న అక్షర సత్యమని.. ఆయన వివరించారు. చంద్రబాబు మళ్లీ ప్రజలను మోసం చేసేందుకే సాధ్యం కాని హామీలతో ముందుకొస్తున్నారని మండిపడ్డారు. 14 ఏళ్లు బాబును, 58 నెలలపాటు జగన్‌ను ముఖ్యమంత్రి హోదాలో చూసిన ప్రజలు ఎవరేమి చేశారో భేరీజు వేసుకుని మరీ చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ అంశాలన్నింటినీ నిశితంగా పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకునేందుకు జెండాలు జతకట్టిన టీడీపీ, జనసేన, బీజేపీ పెత్తందారులపై ఓటు అనే ఆయుధంతో పోటు వేసేందుకు ప్రజల ంతా సిద్ధంగా ఉన్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. 130 సార్లు బటన్ నొక్కి మనల్ని అన్ని రంగాలలో బలోపేతం చేసిన వైయస్ జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి కావడం కోసం ఫ్యాన్ గుర్తుపై మనం రెండు ఓట్లు ఖచ్చితంగా వేయాల్సిందే అని ఓటర్లు ఇప్పటికే స్థిరంగా నిర్ణయించుకున్నట్లు ఆయన ప్రకటించారు. కార్యక్రమంలో 55వ డివిజన్ అధ్యక్షుడు పులివర్తి రమణయ్య, స్థానిక నాయకులు కాటూరి విజయ్, దొప్పలపూడి అంకాలరాజు, నల్లపు భాను ప్రకాష్, గంగవరపు విజయ్ కుమార్, ముట్లూరి ఆకాశ్, వాసిమళ్ళ విజయ్, కర్రి సత్యనా రాయణ, వినుకొండ వినోద్, షేక్ మీరావలి, పువ్వా రపు జేమ్స్, గోలి ఆశీర్వాదం, మాతంగి యోగయ్య, నల్లపు రాకేష్, నల్లగట్ల రవి, పెరికా బుజ్జి, మిర్చియార్డు డైరెక్టర్ అన్నపూర్ణ, మాజీ కార్పొరేటర్ గంటా మరియమ్మ, కూరపాటి వరలక్ష్మి, పెయ్యాల సువార్తమ్మ, సైదాబి, నూలి ఎలిజబెత్ రాణి, పలువురు కార్పొరేటర్లు, పలు కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# మా నాన్నను గెలిపించండి ప్లీజ్

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కిలారి వెంకట రోశ య్యకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కుమార్తెలు సోమవారం లాలుపురం గ్రామంలో ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన పుల్లంశెట్టి సురేష్, నీలం సురేష్ ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. సార్/మేడం ప్లీజ్... ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నాన్నగారిని గెలిపించండి... అంటూ వెంకట రోశయ్య కుమా ర్తెలు శ్రీ సాయి నివ్య, విజయ సాయిలు గడపగడపకు తిరిగా రు. వారికి గ్రామ మహిళలు తోడ్పాటు అందించారు. రోశ య్య గెలుపుకు ఆయన కుటుం బ సభ్యులు కూడా ప్రచారంలో పాల్గొనడం పై గ్రామస్తులు, మహిళలు, వైసీపీ అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# నామినేషన్ వెనక్కి తీసుకున్న "బొర్రా"

- ఫలించిన యరపతినేని మధ్యవర్తిత్వం
- బొర్రాకు సముచిత స్థానం ఇస్తానన్న "కన్నా"





సత్తెనపల్లి,మేజర్‌న్యూస్

జనసేన పార్టీలో టికెట్ దక్కక, కన్నా లక్ష్మీనారాయణ వద్ద ప్రాధాన్యత లభించక స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొర్రా వెంకట అప్పారావు ఎట్టకేలకు తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. గత నాలుగు రోజుల నుంచి టిడిపి నేతలు ఈ మేరకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు కానీ ఉపయోగం లేకపోయేసరికి చివరికి గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రంగంలోకి దిగారు. బొర్రాను బుజ్జగించారు. చంద్రబాబుతో మాట్లాడించారు. భవిష్యత్తు మనదే అన్నారు.ప్రభుత్వం వచ్చాక మంచి పదవి ఇస్తామన్నారు. కన్నాతో సయోధ్య కుదిరించారు. నామినేషన్ వెనక్కి తీసుకునే వరకు వెంట ఉండి మీడియాతో మాట్లాడారు.

**ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి కోసం నేను సైతం త్యాగం చేస్తా: బొర్రా**

మాజీ మంత్రి,నియోజకవర్గ కూటమి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణతో చిన్నపాటి సమస్యలు ఉన్నాయి. కూటమిలో తనకు ప్రాధాన్యత దక్కలేదు. కాబట్టే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచి నామినేషన్ వేశాను. కానీ ఇప్పుడు కన్నా లక్ష్మీ నారాయణ,గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావులతో కూర్చొని మాట్లాడుకుని సమస్యలను పరిష్కరించుకున్నానని,టిడిపి అధినేత చంద్రబాబుతో మాట్లాడిన తర్వాత,కన్నా ఇచ్చిన హామీతో నామినేషన్ వెనక్కి తీసుకుంటున్నానని బొర్రా వెంకట అప్పారావు పాత్రికేయుల ముందు వెల్లడించారు.ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ ఉపసంహరణ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఎన్నో త్యాగాలు చేశారని వారిని అనుసరిస్తూ తాను కూడా త్యాగానికి సిద్ధమైనట్టు చెప్పారు. కన్నా తనకు సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారని వివరించారు. తనతో చర్చించిన యరపతినేని శ్రీనివాసరావుకు, కన్నా లక్ష్మీనారాయణకు ధన్యవాదాలు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం: పిన్నెల్లి రమా

విజయపురిసౌత్, మేజర్‌న్యూస్



మాచర్ల నియోజకవర్గ మాచర్ల మండలం సుబ్బారెడ్డి పాలెం గ్రామంలో పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల నియోజకవర్గం వై.యస్.ఆర్.సి.పి అభ్యర్థి శ్రీ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గారి సతీమణి పిన్నెల్లి రమా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు, గ్రామ ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు అధిక సంఖ్యలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఉత్సాహంతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాచర్ల ఎంపీపీ బూడిద శ్రీనివాస్ రావు, బూడిద సైదులు, నాగులవరం సర్పంచ్ గోగిరెడ్డి వెంకటరమణ, మాజీ ఎంపిటిసి బద్దెల శ్రీనివాసరావు, పెరుమాళ్ళ వెంకటరామయ్య, గౌరీ శంకర్ రెడ్డి అలాగే పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు ప్రజాశీర్వాదమే బలం: నంబూరు వసంతకుమారి

పెదకూరపాడు, మేజర్‌న్యూస్



సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రజా శీర్వదమే మరింత బలం చేకూరుస్తుందని శ్రీమతి నంబూరు వసంతకుమారి అన్నారు. అమరావతి లోని పలు వార్డుల్లో శ్రీమతి నంబూరు వసంత కు మారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రతి ఇంటి కి వెళ్లి గత ఐదేళ్లలో శంకరరావు పాలనలో జరిగిన మంచిని వివరించారు. మరోసారి ఆశీర్వదం చాలని కోరారు. ఈ సందర్భంగా నంబూరు వసంతకు మారి మాట్లాడుతూ.. పెదకూరపాడు నియోజక వర్గ లో ప్రజాభిమానం చూస్తుంటే రాష్ట్రంలో 2019 ఎన్నికలు రిపీట్ అవడం గ్యారంటీ అనిపిస్తోంద న్నారు. జగనన్న పాలనలో ప్రతి పేద కుటుంబానికి సంక్షేమం అందిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్కూళ్లు బాగుపడ్డాయి, ఆస్పత్రులు బాగుపడ్డాయి, దళారీలు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. చంద్రబాబు పాలనలో జన్మభూమి కమిటీల అరా చకాలు మాత్రమే జరిగాయని మళ్లీ చంద్రబాబు అధి కారంలోకి వస్తే అవే అక్రమాలు, అన్యాయాలు రిపీట్ అవుతాయన్నారు. నంబూరు శంకరరావు గారిని మరోసారి మరోసారి ఆశీర్వదిస్తే.. నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు.

# బొల్లాపల్లి మండలంలో జీవి,లావు,మక్కెన,విస్తృత ప్రచారం

వినుకొండ, మేజర్‌న్యూస్



వరికపుడిశెల ప్రాజెక్టు పూర్తిచేసి బీడు బారిన భూములలో పచ్చదనం నింపడమే మా ధ్యేయమని వినుకొండ ఉమ్మడి కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు. సుదీర్ఘకాలంగా నియోజకవర్గ ప్రజలు కలగనే వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తిచేసి ప్రతిచేను కు సాగునీరు,ప్రతి ఇంటికీ రక్షిత మంచినీరివ్వడం బాధ్యతగా తీసుకుంటామనీ హామీ ఇచ్చారు.బొల్లాపల్లి మండలంలో కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు,ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు,మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు విస్తృత ప్రచారం నిర్వహించారు.బొల్లాపల్లి మండలంలోని సోలాయపాలెం, గండిగనుముల, దోమలగుండం,దోమల గుండం తండా, అయ్యన్నపాలెం, గండిగనమల, గరికపాడు, పామిడిపాడు గ్రామాల్లో లో ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.లావు శ్రీకృష్ణదేవరాయులు పుట్టినరోజును పురస్కరించుకొని గండిగనుములలో స్థానిక ప్రజలు, తెలుగుదేశం శ్రేణుల మధ్య ఆయన కేక్ కట్ చేశారు. లావు శ్రీకృష్ణదేవరాయలుకు జీవీ,మక్కెన,స్థానిక ప్రజలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రచారంలో పాల్గొన్న జీవీ,లావు,మక్కెనకు ప్రజలు ఎక్కడికక్కడే అపూర్వరీతిలో స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. సుగాలీలు,లంబాడీ నృత్యాలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.పల్నాడు వాటర్ గ్రిడ్ పూర్తి చేసి ఇంటింటికీ ప్రభుత్వ ఖర్చుతోనే కుళాయి కనెక్షన్ ఇచ్చి మంచినీటిని సరఫరా చేస్తామన్నారు.మేళ్లవాగు, సోలాయపాలెం సహ ప్రతీ చెరువును నింపి తాగు,సాగునీటి అవసరాలు తీరుస్తామని హామీ ఇచ్చారు. ప్రతి పంచాయతీలో ఎన్టీఆర్ కాలనీ ఏర్పాటు చేసి పేదలకు 2 సెంట్ల స్థలం ఇస్తామన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లాకు పేదలను పలకరించడం కూడా ఇష్టం ఉండదని ఎస్సీ,ఎస్టీ,బీసీలంటే చులకనభావన అన్నారు.అందుకే అభివృద్ధి,సంక్షేమం అందించకపోగా తెలుగుదేశం హయాంలో ప్రారంభించిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా పూర్తి చేయలేదని మండిపడ్డారు.తన హయాంలో మందమంచిపాడు వద్ద వంతెన,నెహ్రూనగర్ తండా వద్ద వంతెన,వాడవాడలా సిమెంట్ రహదారులు వేయించానన్నారు. గ్రామగ్రామాన శ్మశానవాటికలు అభివృద్ధి చేశామన్నారు.ఇవేవీ పట్టని బొల్లా జగన్ని ఆదర్శంగా తీసుకొని 3 వేల బెల్టు షాపులు మాత్రం పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు సోలాయపాలెం వస్తున్నప్పుడు చెరువును చూశానని,నీళ్లు లేకుండా ఖాళీగా ఎండిపోయి ఉందన్నారు.ఈచెరువు ఏంచేరువు అని ప్రజలని అడిగితే ఊర చెరువు అని చెప్పారు.ఈ చెరువు నిండితే తాగునీర్రుకు ఉపయోగపడుతుంది అని చెప్పారు.ఆచెరువులో నిండుగా నీళ్లు ఉంటే మన గ్రామం,మన కుటుంబాలు, జీవితాలు ఎలా ఉంటాయని ఒకసారి ఊహించుకోవాలని సూచించారు.నీళ్లు రావాలంటే, ఆ చెరువు నిండాలంటే ఒకటే ఒక అవకాశం ఉందని, వరికపూడిశెల ప్రాజెక్టును పూర్తి చేస్తేనే సాధ్యపడుతుందన్నారు. తండా వాసుల బతుకులు మారాలంటే వరికపూడిశెల ప్రాజెక్టు రావాల్సిందేనని అన్నారు.ప్రాజెక్టుకు కావాల్సిన అనుమతులన్నీ ఈ ఐదేళ్లలో తీసుకొచ్చినట్లు తెలిపారు.అయినా పనులు ఆగిపోవ దానికి కారణం ప్రభుత్వం డబ్బు ఇవ్వక గుత్తేదారు ముందుకు రాకపోవడమేనని అన్నారు. కూటమి ప్రభుత్వంలో వచ్చే సంవత్సరం లోపల మోటార్లు బిగించి పైప్‌లైన్లు వేసి ప్రాజెక్టు పూర్తి చేసి ఈప్రాంత చెరువులను నింపే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు.బొల్లాపల్లి మండల రూపురేఖలు మార్చడానికి జీవీ ఆంజనేయులు,తాను చిత్తశుద్ధితో పనిచేస్తామన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఇద్దరిని మంచి మెజార్టీతో గెలిపించాలని కోరారు.తర్వాత మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ వరికపూడిశెల అనుమతులతో పాటు వినుకొండలో రైల్వే అండర్ పాస్ తీసుకొచ్చింది లావు శ్రీకృష్ణదేవరాయలు అని తెలిపారు.వినుకొండ,గుంటూరు మార్గాన్ని జాతీయ రహదారిగా చేయించారని అన్నారు.పిడుగురాళ్లకు వైద్య ఆస్పత్రితో పాటు కళాశాల కూడా తీసుకొచ్చారని పేర్కొన్నారు.ఐదేళ్లలో ఇన్ని మంచి పనులు చేశారని,అన్నింటికీ మించి మన ప్రాంతం నుంచి ఎవరు వెళ్లినాఆప్యాయంగా మాట్లాడి గౌరవిస్తారని అన్నారు.ప్రజల సమస్యలపై త్వరితగతిన స్పందించడం ఇది ఆయన వ్యక్తిత్వం అన్నారు.జీవీ ఆంజనేయులు గత 20 ఏళ్ల నుంచి శివశక్తి ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అండగా ఉంటున్నారని,కంటి ఆపరేషన్లు,కళ్లజోళ్లు,ఉపకార వేతనాలు, అగ్నిప్రమాద బాధితులకు సాయం చేయడం ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. వినుకొండ, పల్నాడు ప్రాంత అభివృద్ధి మేలు కోసం జీవీ ఆంజనేయులు,ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలను గెలిపించుకోవాల్సిన అవసరం ప్రజలందరిపై ఉందన్నారు ఈ ప్రచారం లో నియోజకవర్గస్థాయి నాయకులు,మండల స్థాయి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మీ అందరికీ రుణపడి ఉంటా జూలకంటి



రెంటచింతల మేజర్ న్యూస్

మండల కేంద్రమైన జెట్టిపాలెం గ్రామంలో మాచర్ల నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఎన్నికల ప్రచారం మండలంలో సోమవారం చివరి దశకు చేరింది. అందులో భాగంగా మంచికల్లు, జెట్టిపాలెం, ముత్యాలంపాడు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బ్రహ్మారెడ్డికి జనహారతి లభించింది. మహిళల మంగళహారతులు నుదుట వీర తిలకం దిద్ది గుమడికాయలతో దిష్టి తీసి ఆశీర్వదించి బాణ సంచామోతలతో విజయ సంకేతాన్ని చూపిస్తూ ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా బ్రహ్మ రెడ్డి ఉద్రేకంగా మాట్లాడుతూ రూ.60ల క్వార్టర్ బాటిళ్లు రూ.200లకు విక్రయిస్తూ నిరుపేదల కొంపలు కూల్చుతున్నారని, అన్యాయంగా దళితుడ్ని చంపి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన పార్టీకే ఓట్లు వేస్తారా లేకుంటే సంక్షేమం అభివృద్ధి పేరుతో ప్రజల్లోకి వచ్చిన టీడీపీ కూటమికి ఓటు వేస్తారా అని ప్రశ్నించారు. ఆర్టీసీ, విద్యుత్ చార్జీలను ఇబ్బడి ముబ్బడిగా పెంచి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా చేసి బజారు పాలు చేసిన జగన్మోహన్రెడ్డి పార్టీకి ఓటేస్తే జీవనం గడపడం దుర్భరంగా మారుతుందని వేదన వ్యక్తం చేశారు. ఉన్నతంగా చదివిన వారికి మటన్ కొట్లు, చేపలు అమ్ముకునే ఉద్యోగాలు చూపిస్తున్నారని విమర్శించారు. జగన్ ఎన్నికల మేనిఫెస్టో మోసపూరితమైందని ఈ పార్టీ కింద (మాచర్ల) పైన (రాష్ట్రంలో) గెలిచే అవకాశమే లేదని అందుకనే నల్గురు ఎమ్మెల్సీలు టీడీపీలోకి వచ్చారని గుర్తు చేశారు. మాచర్లలో ప్రైవేట్ భూముల ఆక్రమణలు, దౌర్జన్యాలు అరికడతానని ఎప్పుడో తాత ముత్తాల నుంచి వచ్చిన ఆస్తులను వాళ్లికే చెందేలా చర్యలు చేపడతానని తాను సేవకునిగా ఉంటూ సేవ చేస్తానని ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశమివ్వాలని బ్రహ్మారెడ్డి వినమ్రంగా కోరుకున్నారు. ఆయా గ్రామాల్లోని నేతలు పెద్ద ఎత్తున టీడీపీ కండువాలు కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో యరపతి నేని మట్టయ్య, శీలంనేని రమేష్, శివ, గోగుల వెంకట్రామిరెడ్డి, సీతారెడ్డి ప్ర భురాజ్యాదవ్, గొట్టం శ్రీనివాసరెడ్డి, నీలం మల్లయ్య, సాంబిరెడ్డి, ఊదేనా యక్లతో పాటు టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, చే ర్రెడ్డి కృష్ణారెడ్డి, బోడపాటి రామకృష్ణ, సిద్ధయ్య, రాయపురెడ్డి గురవారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రసారంలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి



పిడుగురాళ్ల మేజర్ న్యూస్

ఏప్రిల్ 29 ౹ ఎన్నికల ప్రచారంలో భాగంగా పిడుగురాళ్ల రూరల్ గ్రామాలలో ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి , నంద్యాల ధనుంజయరెడ్డి , వున్నం మల్లిఖార్జున, ముఖ్య అతిథులుగా పాల్గొని, తెలుగుదేశం పార్టీ చేసిన పథకాలను, అభివృద్ధిని వివరించి మన కూటమి నియోజక అభ్యర్థి అయిన యరపతినేని శ్రీనివాసరావుని, ఎంపీ అభ్యర్థి లావు కృష్ణదేవరాయలుని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జానపాడు, గుత్తికొండ, జులకల్లు, పందిరిపాలెం, చిన్న అగ్రహారం, పెద్ద అగ్రహారం, మంగాపురం క్యాంప్, చెన్నాయ పాలెం, బ్రాహ్మణపల్లి, కామేపల్లి, కారాలపాడు, తుమ్మలచెరువు గ్రామాలలో ప్రజలను కోరారు. ఈ ప్రచారంలో మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఉపాధ్యక్షులు మేకల సాంబశివరావు పాల్గొన్నారు. ఆ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అత్యధికంగా పాల్గొని తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలపడం జరిగింది.

## గురుకుల పాఠశాల నందు ఖాళీల భర్తీ



వినుకొండ, మేజర్న్యూస్

పట్టణంలోని హనుమాన్ నగర్ నందు గల ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర పాఠశాల నందు ఖాళీల భర్తీని పూర్తి చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ వై శివరామకృష్ణ ప్రకటన ద్వారా తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరం మనకు గాను ఐదవ తరగతిలో 40 ఖాళీలకు గాను ఎస్టీ 32 ఎస్సీ 5 బీసీ రెండు ఓసి ఒకటి ఖాళీలు కలవు ఆరో తరగతిలో ఐదు సీట్లు ఏడవ తరగతిలో ఆరు సీట్లు ఎనిమిదో తరగతిలో మూడు సీట్లు మరియు తొమ్మిదో తరగతిలో 10 బ్యాక్ లాగ్ కాలేలకు ఎస్టీ బాలుర విద్యార్థుల నుండిఅప్లికేషన్లు కోరడమైనది. అడ్మిషన్లు లాటరీ పద్ధతి ద్వారా జరుగునని పాఠశాల ప్రిన్సిపాల్ తెలియజేశారు. మే1 నుండి అప్లికేషన్లు పాఠశాలలో ఇవ్వబడును పూర్తిచేసిన అప్లికేషన్లను పాఠశాల ఆఫీసు నందు మే 20 సాయంత్రం ఐదు గంటల లోపు స్వీకరించబడతాయని తెలియజేసారు. లాటరీ మే 30 తేదీ తీయబడును అన్నారు. వివరాల కొరకు 95 73 6 23 066 నెంబర్ను సంప్రదించగలరు.

## మాచర్ల ఎన్నికల బరిలో 15 మంది అభ్యర్థులు




మాచర్ల, మేజర్న్యూస్

మాచర్ల నియోజకవర్గ సార్వత్రిక ఎన్నికలకు 15 మంది అభ్యర్థులు ఖరారు అయినట్లు ఎన్నికల అధికారి ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. ఈనెల 26వ తేదీన నామినేషన్లు పరిశీలనలో 9 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురికాగా 15 మంది అభ్యర్థుల నామినేషన్లు మిగిలాయి. 29వ తేదీ వరకు . నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. నామినేషన్ల పరిశీలన అనంతరం ఉన్న 15 మందిలో కూడా ఎవరూ తమ నామి నేషన్లను ఉపసంహరణ చేసుకోకపోవడంతో వారు ఎన్నికల బరిలో తమ జాతకాలను పరీక్షించుకో నున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఈనెల 18వ తేదీన ప్రారంభమైన నామినేషన్ల పర్వం 25వ తేదీన ముగియగా 26వ తేదీ సాయంత్రా నికి నామినేషన్ల పరిశీలన ప్రక్రియ, 29వ తేదీనా టికి నామినేషన్ల ఉపసంహరణ తేదీ కూడా ముగి సింది. దీంతో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ముగిసినట్లే. ఇక రెండు ప్రధాన పార్టీల అభ్యర్థుల తో కలిపి బరిలో ఉన్న వారిలో పిన్నెల్లి రామకృ ష్ణారెడ్డి (వైఎస్ఆర్సిపి, సీలింగ్ ప్యాను గుర్తు), యరమల రామచంద్రా రెడ్డి (కాంగ్రెస్, హస్తం గుర్తు), జూలకంటి బ్రహ్మానందరెడ్డి (టిడిపి, సైకిల్ గుర్తు), బచ్చు వెంకటేశ్వర్లు (పిరమిడ్ పార్టీ, టెలివి జన్ గుర్తు), యెనుముల కేశవరెడ్డి (తెలుగు రాజ్యా ధి కార సమితి పార్టీ, రబ్బరు స్టాంపు గుర్తు), నవులూరు శివారెడ్డి(జై భారత్ పార్టీ, టార్చ్ లైట్ గుర్తు), గుండాల సైదులు (బిఎస్పి పార్టీ, ఏను గు గుర్తు), గుమ్మడి కోటేశ్వరరావు (ఇండిపెండెం ట్, బీరువా గుర్తు), సూర ప్రసాద్ (ఇండిపెండెం ట్, పెన్ను స్టాండ్ గుర్తు), వైఆర్ఎస్ సత్యనారా యణ చారి (ఇండిపెండెంట్, గ్లాస్ టంబ్లర్ గుర్తు), షేక్ మాబు జానీ (ఇండిపెండెం ట్, పాత్ర గుర్తు), కొ్ట్రా రాజేష్ (ఇండిపెండెంట్, బక్కెట్ గుర్తు), గోళ్ళ శ్రీనివాసరావు (ఇండిపెం డెంట్, చెప్పులు గుర్తు), కుందూరు వీరాంజి నేయరెడ్డి (ఇండిపెం డెంట్, గన్నా కిసాన్ గుర్తు), డేగల సైద రాజు (ఇండిపెండెంట్, విజిల్ గుర్తు) అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు మాచర్ల నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ విలేకరులకు తెలిపారు. దీంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసి నట్లేనని ఇక అభ్యర్థులు ఎన్నిక లకు సన్నద్ధం కావాలని ఆయన అన్నారు.

## ఘనంగా లావు శ్రీకృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు



రెంటచింతల, మేజర్న్యూస్

మండల కేంద్రమైన రెంటచింతల లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నరసరావుపేట పా ర్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు, నియోజ కవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు యువ నాయకుడు జూలకంటి గౌతమ్ రెడ్డి ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యరపతినేని మహేష్ యువనాయకులు పాల్గొన్నారు. ముందుగా కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టి ఆనందోత్సా హాల నడుమ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసమే పరితపించే నాయకుడు, అలుపెరగని అసాధ్యుడు, ప్రతిక్షణం పల్నాడు ప్రజల కోసం, ప్రతి అడుగు పల్నాడు అభివృద్ధి కోసం పోరాడే యువ నాయకుడు ఎన్డీఏ కూటమి నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవరాయలు మన తెలుగుదేశం పార్టీలో మన పార్లమెంటు సభ్యులుగా ఉండడం మన అదృష్టం అన్నారు. మాచర్ల నియోజకవర్గంలో తండ్రికి తగ్గ తనయుడిగా రాజకీయంగాను వ్యక్తిగతంగాను ఎప్పుడు తండ్రి జూలకంటి బ్రహ్మారెడ్డి అడుగుజాడలో నడుస్తూ నియోజకవర్గాన్ని ముందుకు నడుపుతున్న యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని రెంటచింతల మండలాన్ని నియోజకవర్గ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీ కృష్ణదేవరాయలు కు పుట్టినరోజు బహుమతిగా ఇద్దామన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, వైస్ ఎంపీపీ గొంటు సుమంత్ రెడ్డి, మాజీ పిహెచ్సి చైర్మన్ బోడపాటి రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ మర్రి రాజ్ కుమార్, టౌన్ అధ్యక్షులు మూలి రాజారెడ్డి, సీనియర్ నాయకులు దండే శివయ్య, పంగులూరి పూర్ణచంద్రరావు, అప్పయ్య, సిద్దయ్య, మండేద్దు శౌరెడ్డి, జకరయ్య, దానయ్య, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మాచవరంలో వైసీపీ ఇంటింటి ప్రచారం

మాచవరం, మేజర్‌న్యూస్

మాచవరంలో వైసిపి ఇంటింటి ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేద్దాం, ఫ్యాను గుర్తుకి ఓటు వేసి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ వైసీపీ శ్రేణులు అన్నారు. ముందుగా ఆర్యవైశ్య వార్డుల్లో తిరుగుతూ ప్రసారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తూ, అధికారం వచ్చిన తరువాత అమలు చేసే మేనిఫెస్టో అంశాల గురించి కూడా ఎవరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సైనికుడు రాగిడి నరేష్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకార రమేష్, గ్రామ పార్టీ ఇంచార్జ్ హావుల నరసింహారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల సచివాలయాల కన్వీనర్ కావాటి కిషోర్, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, ఎంపీటీసీ టు మద్దు. అనురాధ కృష్ణాంజనేయులు సుబ్బారావు, అనిల్ కుమార్, వైస్ సర్పంచ్ దార్ల నర్సమ్మ నరసింహారావు, వైసిపి మండల కమిటీ సభ్యులు తండు కాశీ విశ్వనాథ గౌడ్, కాకరపత్తు రామారావు, కొత్త కాశి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



## లగడపాడు గ్రామంలో వైసీపీకి భారీ షాక్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తోనే పెద్దకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందంటూ పలువురు విశ్వసించి వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆర్తి మల్ల రమేష్, ఎంపీపీ గళ్ళ బాబురావు లు అన్నారు... లగడపాడు గ్రామంలో ముస్లిం కాలనీకి చెందిన షేక్ జాన్ మాబు, షేక్ జాన్ షైదా, అబ్దుల్ గఫూర్, షేక్ మహమ్మద్ జానీ, షేక్ మహమ్మద్ రఫీ, షేక్ పెద్ద జాన్ సైదా, షేక్ అశ్వక్, షేక్ చిన్న సైదా, షేకు మహబూబ్ సుభాని, షేక్ ఖాసిం, షేక్ మస్తాన్ వలి, షేక్ సుభాని లు లగడపాడు గ్రామ పార్టీ అధ్యక్షుడు కోటపాటి నాగమల్లి, టీడీపీ నాయకులు యంప రాల వెంకటేశ్వరరావు, వట్టికూటి శివయ్య ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రమేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైకాపా సర్కార్ ముస్లింలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందని, ముస్లింల సంక్షేమం విస్మరించిందని రమేష్ విమర్శించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ముస్లింలకు అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి నిలిపివేసి ముస్లింలను దోకా చేసారన్నారు. ముస్లింలంతా సంఘటిత మై పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కూటమి ప్రభుత్వాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా ఎంపీ పుట్టినరోజు వేడుకలు



వినుకొండ, మేజర్‌న్యూస్

బొల్లాపల్లి మండలంలో ఎంపీ లావు కృష్ణదేవరాయలు జన్మదిన వేడుకలు పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.అడుగడుగునా గ్రామ గ్రామంలో మహిళలు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి కేకులు కట్ చేస్తూ జన్మదిన వేడుకలను పండగల జరుపుకున్నారు.లావు మాట్లాడుతూ మీలో ఒకడిగా నీతో తండాల్లో పుట్టిన రోజులు జరుపుకోవాలని నేను ఇక్కడికి వచ్చానని,నన్ను ఆశీర్వదించాలని కోరారు.అలాగే మే13 న జరగబోయే ఎన్నికల్లో జీవి ఆంజనేయులు నన్ను అఖండ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గంతెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు,మండల ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వైసీపీ సేవాదళ్ మండల అధ్యక్షునిగా కిల్లా. కాశీవిశ్వనాధం నియామకం



కారంపూడి, మేజర్‌న్యూస్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సేవదళ్ కారంపూడి మండల అధ్యక్షునిగా కాపు సామజికవర్గం నాయకుడు కిల్లా. కాశీవిశ్వనాధన్ని నియమిస్తూ పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని మాచర్ల పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి చేతుల మీదగా సోమవారం అందుకున్నారు. కిల్లా. కాశీవిశ్వనాధం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్న నేపథ్యంలో ప్రజలకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరిన్ని సేవలు చేయాలనే ఉద్దేశంతో పార్టీ అధిష్టానం కిల్లా. కాశీకి ఈ పదవి ఇచ్చి పార్టీలో సముచిత స్థానం కల్పించింది. ఇప్పటికే కిల్లా. కాశీ సతీమణి కారంపూడి పంచాయతీ ఆరవ వార్డు సభ్యురాలిగా కొనసాగుతూ పేదవర్గాలకు సేవ చేస్తుంది. తన నియామకానికి కృషిచేసిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి, దుర్గి మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ము. చంద్రశేఖర్ లకు ఈ సందర్భంగా అయన ధన్యవాదములు తెలి పారు. పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జాన్ పాల్, ఎంపీటీసీ వేముల. లింగయ్య, మైనారిటీ నాయకులు మీరా, కిల్లా. మరకొండయ్య, కిల్లా. వెంకటేష్, పలిశెట్టి. వెంకటేశ్వర్లు, అన్నపరెడ్డి. కొండలు, బొజ్జ. విరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీయే ప్రభుత్వం తోనే రాష్ట్ర అభివృద్ధి: టీడీపీ మండల అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ అన్నారు.సోమవారం విజయపురిసౌత్ లో నర్సారావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయులు,మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. టీడీపీ,జనసేన నేతలు కేక్ కట్ చేశారు.అనంతరం వీరాస్వామి యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో నర్సారావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీ కృష్ణ దేవరాయులు,మాచర్ల టీడీపీ అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి లను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో విజయపురి సౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటే శ్వర్లు,జనసేన మండల అధ్యక్షుడు సాంబశివరావు, మైలపల్లి అప్పలరాజు, సైదారావు, సత్తిబాబు,ఆడెపు కోటయ్య, జనసేన అధ్యక్షుడు రాహుల్, కట్టారాజు, వస్తుపురి గోవిందు, శ్రీరామూర్తి, లింగరాజు, పవన్, దనుంజయ్ రావు, రాంబాబు,అప్పలరాజు,రామ్ చంద్, మస్తాన్, శ్రీనివాస్ గౌడ్,రాజేష్,బొబ్బిలి చంద్రశేఖర్,చిరుమామిళ్ల శ్రీనివాసరావు,పండ్ల సైదులు, చరణ్, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వినుకొండ ఈపూరు మండలాల్లో వైసీపీ ప్రచారం



వినుకొండ, మేజర్‌న్యూస్

వినుకొండ నియోజకవర్గంలోని వినుకొండ మండలం పార్వతీపురం,ఈపూరు మండలం శ్రీనగర్ గ్రామం నందు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తనయుడు బొల్లా గిరిబాబు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు.గ్రామాలలోని ప్రతి గడపకు వెళుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ద్వారా వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు చేసిన అభివృద్ధి ని వివరిస్తూ,రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే గా పోటీ చేరుతున్న బ్రహ్మనాయుడుని గెలిపించాలని,మే 13 తేదిన జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అభివృద్ధి ని సహారించాలని కోరుతూ,ఎన్నికల ప్రచారం ను నిర్వహించారు.వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## మల్లంపల్లి మండలం నుంచి భారీ చేరికలు



వినుకొండ, మేజర్‌న్యూస్

బొల్లపల్లి మండలం నుండి వైసీపీ ని వీడి టీడీపీ లోకి దాదాపు 25 కుటుంబాలు నియోజక వర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు,ఎంపీ కృష్ణదేవరాయలు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. సీతారాంపురం తండా నుంచి 15 కుటుంబాలు, గండిగనుమల నుంచి 7 కుటుంబాలు పార్టీలు చేరాయి.వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి - జనసేన - బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు మరియు నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు మరియు మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జున రావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బాగుండాలంటే బాబు రావాలి: కొమ్మాలపాటి



పెదకూరపాడు మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సోమవారం జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి చంద్రబాబు, కూటమి ప్రభుత్వం అవసరం అని, వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మేము అవి చేస్తున్నాం ఇవి చేస్తున్నాం అని ప్రగల్భాలు పలుకుతున్నారు తప్ప చేసిందేమీ లేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఎందరో విదేశాలకు వెళ్లారని, వైకాపా ప్రభుత్వంలో ఎంతమందిని విదేశాలకు పంపించారో చెప్పాలన్నారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు లేవని, అంగన్వాడీలు అనేక రకాల ధర్నాలు చేస్తే కేవలం వెయ్యి రూపాయలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు నారా చంద్రబాబు నాయిడు బిజినెస్ సమ్మిట్ ల ద్వారా 5,13,000 ఉద్యోగాలు కల్పించడం లో కీలక పాత్ర పోషించారన్నారు. కానీ ఈ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం 9,150 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, అలాగే ద్వాక్రా మహిళలకు కూడా 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తే, ఈ ప్రభుత్వం 3 లక్షలకు కుదించిందని, ఇలా చెప్పుకుంటు పోతే ఏ వర్గానికి కూడా ఈ వైసిపి మేలు చేయలేదని అన్నారు. సీఎం జగన్ అన్నా క్యాంటీన్ లు మొత్తం అటకెక్కించారని, అప్పులు చేసి చివరికి పేదలకు చిప్ప చేతికి ఇచ్చారని, ఈ రోజు పేదలను మరింత పేదరికంలోకి నెత్తిన ఘనత జగన్ రెడ్డి కె దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో చదువుకున్న యువకులు వలసలు పోయే పరిస్థితి ఏర్పడిందని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటేసి గెలిపించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, సీనియర్ నాయకులు వేములపల్లి నర్సయ్య, రంగారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, మైనారిటీ నాయకులు రఫీ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి గెలుపుకి మద్దతు బిజెపి నాయకుల ప్రచారం



వినుకొండ మేజర్ న్యూస్:-ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ టీడీపి జనసేన కూటమి తరపున వినుకొండ ఎమ్మెల్యేగా జీవీ ఆంజనేయులు, నరసరావుపేట ఎంపీగా లావు శ్రీ క్రిష్ణ దేవరాయలు విజయాన్ని కాంక్షిస్తూ శావల్యాపురం మండలం వేల్పూరు పంచాయతీ పరిధిలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గట్టుపల్లి శ్రీనివాసరావు,జీవి ఆంజనేయులు తనయుడు హరీష్ బాబు కూటమి తరపున ప్రచారం నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా బీజేపీ తరుపున ఇంటింటికీ వెళ్లి కూటమి బలపర్చిన ఇరువురికి సైకిల్ గుర్తు పై ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలనివారు ఓటరు మహాశయులను కొరడమైనది. కార్యక్రమంలోనాయకులు బొల్లా పేరయ్య, పూరేటి పేరయ్య, వీరయ్య,జెడ్డా లక్ష్మీనారాయణ,వేమా ఏడుకొండలు, పగడాల లక్ష్మీనారాయణ, అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ మద్యం పట్టివేత

గురజాల, మేజర్ న్యూస్ : గురజాల పట్టణంలోని పులిపాడు అడ్డరోడ్డు వద్ద సోమవారం సిఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో సమాచారం మేరకు తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ వ్యక్తి బైక్ పై తెలంగాణ మద్యం ఒక గోతంలో తీసుకొని వెళ్తుండగా గమనించిన పోలీసులు బైక్ పై వస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.. అతని దగ్గర 18 ఫుల్ బాటిల్స్, 48 కోటార్స్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 23 వేలు. నిందితుడు దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన షేక్ సైదా, అతనితోపాటు మరో ఇద్దరు దాదాసాహెబ్, మనీ ముగ్గురిని రిమాండ్ పంపించినట్టు సిఐ బాలకృష్ణ తెలిపారు.

# పరిగటచర్లలో పసుపు మయం .. భారీగా టిడిపిలో చేరికలు





నరసరావుపేట మేజర్‌న్యూస్ పరిగటచర్ల గ్రామంలో భారీగా అరవింద బాబు సమక్షంలో టిడిపిలోకి చేరారు. పరిగట చర్ల గ్రామం పసుపు మయంగా మారిపోయింది. వైసిపి ఆగడాలకు అరాచకాలకు తట్టుకోలేక టిడిపిలో భారీగా చేరినట్లు గ్రామస్తులు అన్నారు. బిపరగటిచర్ల గ్రామంలో వైసీపీ ఖాళీ వైసీపీ కోటలో హీటు పుట్టిస్తున్న కూటమి ప్రచార హోరు అధికార పార్టీ నేతల వెన్నులో వణుకు పుట్టించేలా కూటమి ప్రచారం అరవింద బాబు,లావు కృష్ణదేవరాయలు, సయ్యద్ జిలని సమక్షంలో జోరుగా చేరికలు



వైసిపి కంచుకోటగా భావించే పరగటిచర్ల గ్రామంలో కూటమి నేతల సమక్షంలో చేరికలు హోరెత్తిపోయాయి. అధికార పార్టీ పై ఉన్న అసంతృప్తికి, గోపిరెడ్డి పై ప్రజలు చేస్తున్న తిరుగు బాటుకు నిదర్శనంగా చేరికలు కనిపించాయి. తాము చేరుతామంటే తాము చేరుతామంటూ అరవింద బాబు,లావు శ్రీకృష్ణదేవరాయల సమక్షంలో వందలాది మంది తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి పాలన పై ఉన్న తిరుగుబాటుకు,నియోజకవర్గంలో అరాచకాల పై వ్యతిరేకతకు అద్దం పట్టేలా చేరికలు జరిగాయి. నమ్మించి తడిగుడ్డతో గొంతు కోసిన వైసిపి పార్టీని ఘోరాతి ఘోరంగా ఓడించితీరు తామని ప్రజలు నినాదాలు చేశారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ,ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే అరవింద బాబును,లావు కృష్ణదేవరాయ లను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం మా బాధ్యత అంటున్న గ్రామస్తులు.

ప్రజల కోసం పని చేయాల్సిన పాలకులు..తమ అధికారాన్ని దోపిడీ కోసమే అన్నట్లు వ్యవహ రిస్తున్నారని చదలవాడ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఇంకేమైనా జరిగిందా అని ప్రశ్నించారు. మద్య నిషేధం పేరుతో మహిళల ఓట్లు వేయించుకుని మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టాడు. కల్తీ మద్యం అమ్మకాలతో ప్రజల ఆస్తుల్ని దోచుకుంటున్నాడు. ఇప్పుడు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ఏకంగా ప్రజల ఆస్తుల్ని,భూముల్ని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని మండి పడ్డారు. జగన్ రెడ్డికి డబ్బు,ఆస్తి పై ఎందుకింత మోజు అని ప్రశ్నించారు. ఎంత సంపాదించినా.. మిగిలేది ఆరు అడుగుల నేలే అని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో గోపిరెడ్డి అరాచకం ఏ స్థాయిలో ఉందో.. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు వచ్చిన జన సంద్రమే నిదర్శనం అన్నారు. గోపిరెడ్డిని ఇకపై రాజ కీయాల్లో కాదు కదా రాష్ట్రంలోనే చూసేందుకు ప్రజలు ఇష్టబడడం లేదన్నారు. అధికారంలోకి రాగానే.. నియోజకవర్గంలో గోపిరెడ్డి చేసిన ఘోరాలన్నింటినీ బయట పెడతాం. దోచుకున్న ప్రతి పైసా కక్కిస్తాం. ఆక్రమించుకున్న ప్రతి గజం భూమినీ పేదలకు అందించి తీరుతామని చదలవాడ అరవింద బాబు సవాల్ చేశారు. కార్యక్రమంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు,జనసేన ఇంఛార్జి సయ్యద్ జిలానీ,కపిలవాయి విజయకుమార్,ఇతర ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా"వావిలాల"వర్ధంతి..నివాళులర్పించిన ప్రముఖులు



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్: భరతమాత బానిస సంకెళ్లు తెంచేందుకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ పాలకులను తరిమికొట్టిన మహనీయులలో వావిలాల గోపాలకృష్ణయ్య ప్రముఖులు. స్వాతంత్రం అనంతరం స్వతంత్ర అభ్యర్థిగా సత్తనపల్లి నుంచి పోటీ చేసి నాలుగు సార్లు వరుసగా గెలుపొందారు. అనంతరం గ్రంథాలయ ఉద్యమ రథ సారథిగా, దళిత, గిరిజనోద్ధరణ ఉద్యమ నాయకుడిగా ఆయన ముందు నడిచారు. పద్మభూషణ్‌తో పాటు ఎన్నో పురస్కారాలు, సత్కారాలను అందుకున్నారు. సోమవారం ఆయన 21వ వర్ధంతి సందర్భంగా సత్తెనపల్లిలోని వావిలాల స్మృతి వనంలో వావిలాల సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, గుంటూరు మార్కెట్‌యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారా



యణ, వావిలాల సంస్థ అధ్యక్షులు సత్యం, కార్య దర్శి మనవ సోడేకర్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి చుక్కా చంద్రపాల్, జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థి జొన్నలగడ్డ విజయ్ కుమార్,మద్యపాన విమోచన కమిటీ మాజీ చైర్మన్ వల్లెంరెడ్డి లక్ష్మణ్ రెడ్డి,బిజెపి నాయకురాలు పుట్టి లక్ష్మీ సామ్రాజ్యం, ఆతుకూరి నాగేశ్వరరావు,చౌట శ్రీనివాసరావు, కొమ్మిసెట్టి సాంబశివరావు,సయ్యద్ పెద కరి ముల్లా, తవిటి భావన్నారాయణ, గన్న మనేని శ్రీనివాసరావు, తదితర నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు వావిలాల వారి అభిమానులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# కూటమి ప్రభుత్వం రాగానే నిర్మాణ రంగానికి పూర్వవైభవం:జీవీ

**జీవీ, మక్కెన సమక్షంలో టీడీపీలో చేరిన భవన నిర్మాణ కార్మికులు**



వినుకొండ మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం రాగానే నిర్మాణ రంగానికి పూర్వవైభవం తీసుకుని వస్తామని,భవన నిర్మాణ కార్మికులందర్నీ ఆదుకుంటామని నియజకవర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు అన్నారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలోని 25 లక్షల మందికి పైగా ఉన్న భవన నిర్మాణ కార్మికుల బతుకులను ఛిద్రం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వినుకొండ నియోజకవర్గం పెయింటర్స్ అసోసియేషన్‌కు చెందిన భవన నిర్మాణ కార్మికులు పెద్దఎత్తున తెలుగుదేశంలో చేరారు.కొణిదల శ్రీనివాసరావు, గంగినేని రాఘవరావు ఆధ్వర్యంలో మొత్తం 52 కుటుంబాలు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నాయి. వినుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారందరికీ జీవీ ఆంజనేయులు,మక్కెన మల్లికార్జునరావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తర్వాత మాట్లాడిన జీవీ తెలుగుదేశం హయాంలో సులువుగా దొరికే ఇసుకను అడ్డంగా తవ్వేసి అడ్డదారుల్లో అధిక ధర అమ్మేసుకుని,ఇదే ఇసుకపై ఆధారపడే భవన నిర్మాణ కార్మికుల బతుకులను బుగ్గిపాలు చేసిందన్నారు.సంక్షేమ బోర్డు నిధులను సైతం దారి మళ్లించి కార్మికు ప్రయోజనాలను అటకెక్కించింది వైసీపీ ప్రభుత్వం అని అన్నారు.కొత్త ఇసుక విధానంతో పాటు ఇనుము,ఇటుకల ధరల పెరుగుదల భవన నిర్మాణ కార్మికుల నడ్డి విరిచిందన్నారు. తెలుగుదేశం పార్టీ హయంలో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డును స్వతంత్రంగా,సమర్థంగా పనిచేయ నిచ్చామని తెలిరపారు.తద్వారా గుత్తేదారుల సెస్, సభ్యత్వ రుసుం రూపంలో ఏటా కోట్లు బోర్డుకు జమ కావడం,దీనికి సమాన గ్రాంటు ఇచ్చి కార్మికుల ప్రయోజనాలను కాపాడామన్నారు.వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత బోర్డు నిధులు ఏమయ్యాయో తెలియదన్నారు.నవరత్నాల పథకాలే అందిస్తున్నా మంటూ అదనపు ప్రయోజనాలను తుంగలో తొక్కేసిందన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే వారి సమస్యలన్నీ తీర్చడంతో పాటు పెండింగ్‌లో ఉన్న వేలాది క్లెయిమ్‌లను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. వినుకొండ నియోజకవర్గంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటానని అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలను పరిష్కరిస్తానని జీవీ హామీ ఇచ్చారు.

## వైసీపీని వీడి టిడిపిలో భారీ చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన యరపతినేని**



దాచేపల్లి మేజర్‌న్యూస్: పిడుగురాళ్ళ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు దాచేపల్లి మండలం కేసానుపల్లి గ్రామంలోని ఎస్సీ మాదిగ సామాజికవర్గానికి చెందిన 10 కుటుంబాలు వైసీపీ పాలన పట్ల విసుగు చెంది, తెలుగుదేశం పార్టీ విధానాలు నచ్చి సోమవారం లిగురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ లోకి చేరటం జరిగింది

**పార్టీలోకి చేరిన వారు :**

చెట్టిపోగు వెంకయ్య,చెట్టిపోగు యేసయ్య,చెట్టిపోగు కోటయ్య,చెట్టిపోగు ప్రేమ్ సాగర్,చెట్టిపోగు కాశయ్య, చెట్టిపోగు ప్రసాద్ రావు, చెట్టిపోగు సామేలు, చెట్టిపోగు ఇశ్రాయేలు, చెట్టిపోగు జ్యోతి బాబు,మీసాల బాబు లను పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీ బలోపేతకానికి కృషి చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరి రామకోటయ్య, నెల్లూరి శ్రీను, నెల్లూరి హనుమంత రావు, నెల్లూరి రామారావు, నెల్లూరి కోటయ్య, బొల్లా కిట్టారావు, కొల్లూరి నాగేశ్వరరావు, షేక్ జానయ్య, కర్నాటి సైదియ్య, గొంది చందు, జనసేన పార్టీ నాయకులు కోట మధు, తోట నాగేశ్వరరావు, సిహెచ్ పెద్ద పాపయ్య, వి సుధీర్,శ్రీపతి ప్రసాదరావు, సిహెచ్ ఏసుదానం, సిహెచ్ ఏసు పాదం, ఎస్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ మీద ప్రభుత్వం కీలక నిర్ణయం

**మున్సిపల్ కమిషనర్ బి.గిరికుమార్, ఎంపీడీవో వి.వెంకటేశ్వర్లు**



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: పట్టణంలోమే 1వ తేదీ వస్తోందంటే సామాజిక పెన్షన్ల పంపిణీకి గడువు దగ్గర పడిందని అంటున్నారు పెన్షన్ దారులు. ప్రతీ నెలా ఒకటవ తేదీ నాటికి పెన్షన్లు లబ్దిదారుల ఖాతాలో అందాల్సి ఉంది. అయితే ఏప్రిల్ నెలలో వాలంటీర్లను తప్పించడంతో పెద్ద రచ్చ జరిగింది. దాంతో అందరినీ సచివాలయాలకు రప్పించుకుని పెన్షన్లు పంపిణీ చేశారు. ఇదంతా వారం రోజులకు పైగా ప్రక్రియగా సాగింది. ఇపుడు చూస్తే మళ్లీ అలాంటి విధానమే అమలు చేస్తే కనుక తీవ్రమైన వడగాలుల దెబ్బలకు చాలా మంది ప్రాణాలు పోగొట్టుకునే అవకాశాలు ఉంటాయి. దాంతో టీడీపీ సహా ఇతర ప్రతిపక్షాలు ఈసీని ఆశ్రయించాయి. ఈసీ కూడా పెన్షన్లకు ఇంటి వద్దకే అందచేసేలా చర్యలు చేపట్టమని ఏపీ ప్రభుత్వానికి సూచించింది. ఈ విషయంలో ఈసీ పేర్కొన్న మార్గదర్శకాలను అనుసరించాలని కూడా స్పష్టం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. సామాజిక పెన్షన్లకు ఇళ్ళ వద్దకే అందచేసే విధంగా చర్యలు చేపడుతోంది. పెన్షన్ లబ్దిదారులకు బ్యాక్ ఖాతాలు ఉంటే నేరుగా వారి ఖాతాలలోనే ఆ డబ్బును వేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆ విధంగా బ్యాంక్ ఖాతాలు లేని వారి ఇళ్ళకు వెళ్ళి పెన్షన్లు అందచేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ విధంగా చేయడం వల్ల మే నెల ఎండల బారి నుంచి పెన్షనర్లను తప్పించినట్లు అవుతుంది. ఈసీ కూడా ఈ విధమైన నిర్ణయం తీసుకోవాలనే కోరుతూ వచ్చింది. పైగా మే 1వ తేదీకే పెన్షన్లు అందరి ఖాతాలో పడిపోయేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. పిడుగురాళ్ల మున్సిపల్ పరిధిలో 6.797 మందికి గాను రూ .2 కోట్ల 6 లక్షల రూపాయలు పంచవలసి ఉంది. పిడుగురాళ్ల మండల పరిధిలో 9 వేల 47 మందికి గాను రూ.2కోట్ల 69లక్షల 61వేల 500 వందల రూపాయలు. మొత్తం 5,29,61,500 5 కోట్ల 29 లక్షల61 వేల 500 రూపాయలు పింఛన్ దారులకు పంచవలసి ఉంది. వీరందరికీ కచ్చితంగా ఒకటవ తేదీలోగా పంపిణీ చేయాల్సి ఉంది. బ్యాంకులో అకౌంటు ఉన్నవారికి జమ చేస్తారు.ఇక మిగిలిన వారికి సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దనే పెన్షన్లు అందించే ఏర్పాట్లు చేస్తారు.

ఈ మేరకు పిడుగురాళ్ల ఎంపీడీవో వి వెంకటేశ్వర్లు తెలిపారు. ఏది ఏమైనా ఎండ దెబ్బకు పండుటాకులు రాలిపోయే ప్రమాదం ఉంది గనుక ఈ పెన్షన్ల పంపిణీ ప్రక్రియ ప్రశాంతంగా సాగాలని పెన్షన్ దారులు కోరుకుంటున్నారు.

# ప్రతి ఒక్కరికి సమచిత స్థానం...

**-వైసీపీ నుంచి టీడీపీలోకి వంద కుటుంబాలు**
**-సత్తెనపల్లి, మాచర్ల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థులు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



రెంటచింతల, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరికి సమచిత స్థానం కల్పిస్తానని వారి సామాజిక అభివృద్ధికి కృషి చేస్తానని మాచర్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. సోమవారం రెంటచింతల మండలం పాల్వాయి గ్రామానికి చెందిన సర్పంచ్ మందలపు విజయలక్ష్మి తనయుడు మందలపు హనీమిరెడ్డి పోలగాని బ్రహ్మ ఆధ్వర్యంలో వైసీపీ పార్టీకి చెందిన 100 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు సత్తెనపల్లి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాచర్ల ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి వీరిని పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు పార్టీ లో చేరిన వారిలో వైసిపి ముఖ్య నేత పాలవాయి సొసైటీ మాజీ అధ్యక్షులు తేలుకుట్ల కోటిరెడ్డి ఉన్నారు.చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి కుటుంబంలోని ఆర్థిక అభివృద్ధి కనిపిస్తుందని భవిష్యత్తులో మన రాష్ట్రం బాగుండాలంటే ఈ రాక్షస పాలన పోయి మళ్లీ చంద్రబాబుని సీఎం చేసుకోవాలని అన్నారు.

# నాలుగో వార్డ్‌లో టిడిపి కార్యాలయం ప్రారంభం

వినుకొండ మేజర్ న్యూస్:పట్టణం లోని,4 వార్డు నందు గల, శ్రీనివాస్ నగర్ నందు నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని వినుకొండ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి జీవీ ఆంజనేయులు , సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



# మాచవరంలోవైసిపి ఇంటింటి ప్రచారం

మాచవరం మేజర్‌న్యూస్: మాచవరంలో వైసిపి ఇంటింటి ప్రచార కార్యక్రమం సోమవారం నిర్వహించారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిగా చేద్దాం, ఫ్యాను గుర్తుకి ఓటు వేసి గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డిని, నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ ను గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగిందని గ్రామ వైసీపీ శ్రేణులు అన్నారు. ముందుగా ఆర్యవైశ్య వార్డుల్లో తిరుగుతూ ప్రసారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రచారం చేస్తూ, అధికారం వచ్చిన తరువాత అమలు చేసే మేనిఫెస్టో అంశాల గురించి కూడా ఎవరిస్తూ ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మాజీ సైనికుడు రాగిడి నరేష్, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకార రమేష్, గ్రామ పార్టీ ఇంచార్జ్ హావుల నరసింహారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల సచివాలయాల కన్వీనర్ కావాటి కిషోర్, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మహమ్మద్ జానీ, ఎంపీటీసీ టు మద్దు. అనురాధ కృష్ణాంజనేయులు సుబ్బారావు, అనిల్ కుమార్, వైస్ సర్పంచ్ దార్ల నర్సమ్మ నరసింహారావు, వైసిపి మండల కమిటీ సభ్యులు తండు కాశీ విశ్వనాథ గౌడ్, కాకరపత్తు రామారావు, కొత్త కాశి విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయ గణపతి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు





గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో గోరంట్ల: గోరంట్ల గ్రామంలోని విజయ గణపతి దేవాలయ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ మాజీ సర్పంచ్ యర్రంశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, సోమవారం భక్తులకు, గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ మాట్లాడుతూ గోరంట్ల గ్రామ అభివృద్ధిలో వేణుగోపాల్ పాత్ర వెలకట్టలేనిదని, ఆయన చూపిన మార్గంలో గ్రామస్తులు, యువత నడుస్తూ గ్రామ అభివృద్ధికి నిత్యం పాటుపడుతున్నారని కొనియాడారు. ఆధ్యాత్మిక ప్రాంతంగా గోరంట్లను తీర్చిదిద్దటంలో వేణుగోపాల్ నూటికి నూరు శాతం విజయం సాధించారని అభినందించారు. ప్రతి పండుగకు, శుభకార్యాలకు కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరిని ఆహ్వానించి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం ఎంతో గొప్ప విషయమని అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి మంచి కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాలని ధర్మచరణ్ ఆకాంక్షించారు. యర్రంశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ గోరంట్ల గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించటం ఏంతో ఆనందించదగ్గ విషయమన్నారు. గోరంట్లను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లేందుకు తాను నిత్యం సిద్ధంగా ఉంటానన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికై యువత మంచి మార్గంలో నడుస్తున్నారని, తాను తలపెట్టే ప్రతి పని విజయవంతం కావటానికి తన సన్నిహితులు, గ్రామ ప్రజలు నిత్యం తన వెంట ఉంటున్నవారందరికి వేణు గోపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంచెర్ల ఆంజనేయులు, ప్రత్తిపాడు తెదేపా అభ్యర్థి బుర్ల రామాంజనేయులు, తాడిశెట్టి మురళి, కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి, ఆలయ కమిటీ సభ్యులు, గోరంట్ల గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి పెన్షన్లు

## జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్



నరసరావుపేట మేజర్‌న్యూస్: పింఛన్ల కోసం ఎవరూ గ్రామ/ వార్డు సచివాలయం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా పంపిణీ చేస్తున్న సామాజిక భద్రత ఫించన్లను మే, జూన్ నెలలో డీబీటీ (డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ ఫర్)తో పాటు, ఇంటింటికి పంపిణీ కూడా చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న మే, జూన్ నెలలో సామాజిక భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఫించన్లు డీబీటీ విధానంతో పాటు, నిస్సహాయ స్థితిలో ఉన్న వారికి ఇంటింటికి పద్ధతిలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 2,81 ,235 పెన్షన్ లబ్ధిదారులకు గాను మొత్తం రూ.84,01,36,500. అందులో 2,10,007 మందికి నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఫించన్ సొమ్ము మొత్తం రూ. 63,01,35,000/- జమ చేయడం జరుగుతుందన్నారు.

మిగిలిన 71,228 మందిలో దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, వివిధ ఆరోగ్య కారణాలతో మంచానికే పరిమితమైన వారు, వీల్ చైర్స్ లో ఉన్నవారు, సైనిక పింఛన్ పొందేవారు, వితంతువులకు మొత్తం రూ.21,00,01,500/- ఇంటి వద్దనే ఫించన్ సొమ్ము అందజేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు ఎవరు పింఛన్ కోసం గ్రామ/వార్డు సచివాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఈమేరకు ఎవరికి ఏ విధంగా పింఛన్ పంపిణీ చేయాలనే అంశంపై గ్రామ/వార్డు సచివాలయాలకు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని ఆయన వివరించారు. పంచాయతీ, వార్డు సెక్రటరీలు మంగళవారం బ్యాంకుల నుంచి పింఛన్ సొమ్ము డ్రా చేసుకుని మే 1 నుంచి పింఛన్ పంపిణీ చేస్తారన్నారు. పింఛన్ల కోసం వృద్ధులు, నిస్సహాయులు కంగారు పడనవసరం లేదన్నారు. డిబిటి పంపిణీ విధానంలో ఆధార్ నెంబర్ కి అనుసంధానం చేసిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే ఫించన్ సొమ్ము జమ చేయడం జరుగుతుందన్నారు. ఏదైనా కారణం చేతనైనా ఎవరికైనా బ్యాంకు ఖాతాలో పింఛన్ సొమ్ము జమ కాకపోతే అటువంటి వారి వివరాలను సేకరించి, మే 3వ తేదీ లోపు వారికి కూడా ఇంటి వద్దనే ఫించన్ సొమ్ము అందజేచేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫించన్ల పంపిణీపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికార యంత్రాంగం బ్యాంకులకు ఆదేశాలు జారీచేసిందన్నారు.

# పొన్నూరులో పోటెత్తిన ప్రజలు

## :ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి:



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో రానున్నవి రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే చారిత్రాత్మక ఎన్నికలని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఇంటింటి చరిత్రను నిర్దేశించే నిర్ణయాత్మక ఎన్నికలుగా ఇవి ఎప్పటికీ గుర్తుండి పోతాయని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుం టూరు జిల్లా అధ్యక్షుడుగా నియమితులైన రాష్ట్ర గ్రంథాల య పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు సోమవారం లేళ్ళ అప్పిరెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మందపాటి శేషగిరిరావును శాలువా, పుష్పగుచ్ఛంతో లేళ్ళ అప్పిరెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, జగనన్న ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా.. ప్రజల ఆశలు, ఆకాంక్షల మేరకు పని చేసే సమర్ధుడైన మద్దాళి గిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడుగా నియమితులవడం అత్యంత సముచితమని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్‌గా, పార్టీ సీనియర్ నేతగా ఆయన చేసిన కృషి ఎనలేనిదని ప్రశంసించారు. ప్రజలందరికీ మేలు చేయాలనే తలంపు.. అందరినీ కలుపుకుపోయే తత్వం.. అన్నింటికీ మించి పార్టీ పట్ల పూర్తి అంకితభావం సొంతమైన మందపాటి నిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండే నేతగా ఆయన వివరించారు. రాష్ట్ర దశ దిశ నిర్దేశించే ఎన్నికలు జరుగుతున్న కీలకమైన సమయంలో నియమితులైన మందపాటి శేషగిరిరావు నేతృత్వంలో పార్టీ గుంటూరుజిల్లాలో మరింత బలోపేతమై గుంటూరు పార్లమెంటు స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలను భారీ మెజారిటీతో కైవసం చేసుకోవడం ఖాయమని ఆయన ప్రకటించారు. జనం జనం ప్రభంజనంలా సాగుతున్న జగనన్న ఎన్నికల ప్రచార సభలను చూసి విపక్షాలకు వెన్నులో వణుకు పుడుతున్నట్లు లేళ్ళ అప్పిరెడ్డి ఎద్దేవా చేశారు. ప్రాంతాలకు అతీతంగా ఎక్కడ సభ పెట్టినా అది జన సంద్రంగా మారి ఎన్నికల రణానికి సిద్ధమంటూ హోరెత్తుతున్నట్లు ఆయన వెల్లడించారు. గుంటూరు జిల్లా పొన్నూరు సభకు పోటెత్తిన ప్రజా సమూహమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ముందే ఓటమి ఖరారై కూటమి కుదేలైందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఓటమి భయంతోనే మంచి చేసి ప్రజల మనసు గెలిచిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ ముందు నిలవలేక కుట్రలు, కుతంత్రాలు, మోసపూరిత మాటలతో ఎన్నిఎత్తులు వేసినా చిత్తవక తప్పదన్నారు. జగన్‌ను ఒంటరి చేసి ఓడించాలని విలువలు విశ్వసనీయత లేని వారంతా ఒకవైపు.. జనాన్ని ఒంటిచేత్తో గెలిపించాలన్న గట్టి సంకల్పంతో జగనన్న ఒక్కడే మరోవైపు నిలిచిన నేపథ్యంలో మంచికి మోసానికి జరుగుతున్న యుద్ధంలో చివరికి మంచే గెలుస్తుందని లేళ్ళ అప్పిరెడ్డి తేల్చి చెప్పారు. మందపాటి శేషగిరిరావు మాట్లాడుతూ, కీలకమైన తరుణంలో తనను గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పరిధిలోకి వచ్చే గుంటూరు పార్లమెంటు స్థానంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలిపించే దిశగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. నాయకులందరినీ కలుపుకుని పని చేస్తానన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేస్తానని తెలిపారు. మందపాటి శేషగిరిరావుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, కె నరేంద్రరెడ్డి, జాన్ తదితరులు ఉన్నారు.

# ఎన్నికలలో తెలుగుదేశం గెలవాలని పాదయాత్ర

గురజాల, మేజర్‌న్యూస్: మే 13న జరగనున్న సర్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం ఉమ్మడి కూటమి గెలవాలని సోమవారం గురజాల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి దేవస్థానం నుండి దైద స్వయంభు అమరలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ కార్యకర్త జగదీష్ పాదయాత్ర చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా



గురజాల నియోజకవర్గం నుంచి పల్నాడు అభివృద్ధి ప్రదాత యరపతినేని శ్రీనివాసరావు శాసనసభ్యుడిగా గెలిచి అసెంబ్లీలోకి అడుగు పెట్టాలని అకాంక్షిస్తూ కాలినడకన పాదయాత్ర చేసినట్లు తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి అమరలింగేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# శ్రీరాముని కళ్యాణ వేడుకలు

వినుకొండ మేజర్ న్యూస్:-పట్టణంలోని నిమ్మల బావి బజారు నందు వేంచేసి ఉన్న శ్రీ పట్టాభి రామస్వామి ఆలయం నందు శ్రీరామనవమి వేడుకల 12 రోజుల కళ్యాణ మహోత్సవం పండగ భక్తులు వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో 2000 మందికి భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు పెద్దలు మహిళలు కమిటీసభ్యులు అందరూ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పూజారి బాల, వైస్‌ప్రెసిడెంట్ బేతంచెర్ల పెద్ద నరసింహారావు, సెక్రెటరీ గంగన గుంట్ల వెంకటేశ్వర్లు,



జాయింట్ సెక్రెటరీ కొల్లి కోటేశ్వరరావు, కోశాధికారి నారాయణ, కమిటీ ఆలయ కమిటీ నెంబర్లు పాల్గొని అన్నసంతర్పణ నిర్వహించారు.